


www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## త్వరలోనే మిగిలిన రెండు గ్యారెంటీలు అమలు: అడ్లూరి లక్ష్మణ్



SATURDAY 17TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 287 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 17 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 287 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం..



### గోల్కొండలో 'హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్'ను ప్రారంభించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్, జనవరి 16 : సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'హాట్ ఎయిర్ బెలూన్ రైడ్ ఫెస్టివల్' పర్యాటక రంగంలో కొత్త అధ్యాయమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వినూత్న ఆలోచనలకు తెలంగాణ ప్రపంచ స్థాయి వేదిక అని చాటి చెప్పేందుకు.. అంతర్జాతీయ స్థాయిలో వేడుకలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శుక్రవారం ఉదయం మంత్రి గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ క్లబ్ వేదికగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బెలూన్‌లో గంటన్నరసేపు గగనతలంలో విహరించి 13 కి.మీ. దూరంలోని అప్పాజీగూడ శివారులో దిగారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 'ఓవైపు ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలతో ఆతిథ్యాన్ని చాటుతుండగా, మరోవైపు హాట్ ఎయిర్ బెలూన్, డ్రోన్ ఫెస్టివల్స్ ద్వారా ఆధునిక సాంకేతికతను, భవిష్యత్తు దృక్పథాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాం. 'డెస్టినేషన్ తెలంగాణ' అనే బ్రాండ్‌ను బలోపేతం చేస్తూ.. ప్రపంచ పర్యాటక కేంద్రంగా తెలంగాణలోని సహజ సౌందర్యాన్ని, చారిత్రక వారసత్వాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం' అని అన్నారు. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షిస్తూ, భాగస్వామ్య పద్ధతిలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, నాణ్యమైన సేవలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. పర్యాటక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. ఆకాశంలో ఎగురుతున్న ఈ బెలూన్లు.. తెలంగాణ పర్యాటక రంగం ప్రపంచ స్థాయి ఎత్తులకు చేరుకోబోతోందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి తదితరులు పాల్గొన్నారు.

# గేమ్ చేంజర్‌గా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు: భట్టి

**హైదరాబాద్, జనవరి 16 :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలు గేమ్ చేంజర్‌గా మారనున్నాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్టీఎఫ్) నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నేతలతో భట్టి మాట్లాడుతూ.. సమీకృత గురుకుల పాఠశాల భవనాల నిర్మాణం కూడా దేశానికే ఆదర్శం కాబోతుందన్నారు. కార్యక్రమంలో ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు, ప్రతినిధులు గండు యాదగిరి, షేక్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, విద్యుత్తు సంస్థల్లో 1999 నుంచి 2004 దాకా నియమితులైన వారందరికీ పాత పెన్షన్ విధానం (జీపీఎఫ్) వర్తింపచేయాలంటూ భట్టి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జీపీఎఫ్ సాధన సమితి కోరింది. ఈ మేరకు వారిని సంఘం చైర్మన్ బి.మంగీలాల్ నేతృత్వంలో ప్రతినిధులు కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని భట్టి హామీనిచ్చినట్లు వారు తెలిపారు.



## టెక్ రంగంలో ఉద్యోగాల జాతర

### 2026లో 1.25 లక్షల కొత్త నియామకాలు వెల్లడించిన అడిక్కో ఇండియా నివేదిక

హైదరాబాద్, జనవరి 16 : భారతీయ టెక్నాలజీ రంగంలో ఉద్యోగ నియామకాలు 2026లో గణనీయంగా పెరగనున్నాయని వర్క్‌ఫోర్స్ సొల్యూషన్స్ సంస్థ అడిక్కో ఇండియా వెల్లడించింది. శాశ్వత, తాత్కాలిక, కాంట్రాక్ట్ ప్రాతిపదికన జరిగే మొత్తం నియామకాల్లో 12-15% వృద్ధి నమోదవుతుందని, దీనిద్వారా సుమారు 1.25 లక్షల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని సంస్థ తన నివేదికలో పేర్కొంది. గత రెండేళ్లుగా ఐటీ రంగంలో కొనసాగిన స్తబ్ధతకు తెరపడి, 2025 నుంచి నియామకాలు స్థిరపడడం ఈ సానుకూల ధోరణికి కారణమని విశ్లేషించింది. టెక్ కంపెనీలే కాకుండా నాన్‌టెక్ రంగాల్లోని సంస్థలు కూడా డిజిటల్ పరివర్తనకు పెద్దపీట వేస్తుండడం ఒక ముఖ్యమైన పరిణామమని అడిక్కో ఇండియా డైరెక్టర్ సంకేత్ చెన్నప్ప తెలిపారు. ప్రస్తుతం ఏఐ, డేటా ఇంజనీరింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాలు కంపెనీల ప్రాథమిక అవసరాలుగా మారిపోయాయని నివేదిక వెల్లడించింది.



## అమల్లోకి నో హెల్మెట్ నో పెట్రోల్ రూల్



# 52 మంది మావోయిస్టుల లొంగుబాటు

### వీరందరిపై రూ.1.41 కోట్ల రివార్డు- ములుగు జిల్లాలో మరో ఇద్దరి లొంగుబాటు

చర్ల, జనవరి 16: ఛత్తీస్‌గఢ్‌లో ని బీజాపూర్ ఎస్పీ జితేందర్ యాదవ్ ఎదుట శుక్రవారం 52 మంది మావోయిస్టులు లొంగిపోయా రు. వీరందరిపై సుమారు రూ.1.41 కోట్ల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ, ఏవోబీ, మహారాష్ట్ర ఏరియా కమిటీలో పని చేసిన మావోయిస్టులున్నారని చెప్పారు. తక్షణ సాయం కింద వీరికి 50 వేల చొప్పున నగదు అందజేశామన్నారు. ఇదిలాఉండగా మద్దేడు అడవుల్లో శుక్రవారం మావోయిస్టు పార్టీ డంప్‌ని బలగాలు గుర్తించాయి. మావోయిస్టు సామగ్రి, వస్తువులు స్వాధీనం చేసుకున్నాయి. కాగా, ములుగు జిల్లా ఏటూరునాగారంలో ఇద్దరు మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయార



## వర్సిటీ ప్రాంగణాల్లో పరిస్థితులు దారుణం: సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 16:** దేశంలోని ఉన్నత విద్యాసంస్థల క్యాంపస్‌లు దారుణంగా ఉన్నాయని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ముఖ్యంగా విద్యార్థుల మానసిక పరిస్థితులను అంచనా వేసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని పేర్కొంది. విద్యార్థుల ఆత్మహత్యలు, అసహజ మరణాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా సమయానుగుణంగా పోలీసులకు వెల్లడించడం లేదని.. ఇకపై అలా జరగడానికి వీల్లేదని స్పష్టం చేసింది. విద్యార్థుల ఆత్మహత్యలకు సంబంధించిన సమాచాన్ని పోలీసులకు తక్షణమే నివేదించాలని ఉన్నత విద్యాసంస్థలను సుప్రీంకోర్టు ఆదేశించింది.



### 18న సింగోటం లక్ష్మీ నరసింహస్వామి

# బ్రహ్మోత్సవాలు



మహబూబ్‌నగర్  జనవరి 16

నాగర్ కర్నూలు జిల్లా పరిధిలోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి 8 కిలోమీటర్ల దూరంలో గల అత్యంత మహిమానితం కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 18న ఆదివారం రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ  బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే రథోత్సవం (తేరు) తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగర్ కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి, ఆర్టీసీ డిపోలో నుంచి ప్రత్యేక స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పుణ్యక్షేత్రాలలో భాగంగా సింగోటం లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది రాష్ట్రంలో వివిధ ఆలయాలలో లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ రూపంలో దర్శనం ఇస్తుండగాస సింగోటం గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఒక ప్రత్యేకంగా శివలింగ రూపంలో రాత్రి శిల విగ్రహం రూపంలో ఇక్కడ దర్శనం ఇవ్వడం విశేషం ఈ ఆలయ అభివృద్ధి కోసం ఈ ప్రాంతాన్ని పర్యాటక రంగంగా తీర్చి దిద్దుతామని గత ప్రభుత్వం హయాంలో నిధులు కేటాయించిన ఇప్పటికి పనులు ప్రారంభించక ఆలయం పునర్నిర్మాణానికి నోచుకోకపోవడం బాధాకరం రాజకీయాల కుంపటి వల్ల ఎంతో చరిత్ర గల సింగోటం లక్ష్మీనరసింహస్వామి ఆలయం పునర్నిర్మాణానికి పునాదులు పడలేదు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన సింగోటం ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఈ ఆలయం ఎంతో చరిత్ర గల ఆలయంగా చెప్పవచ్చు. సింగోటం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎదురుగా లక్ష్మీ దేవమ్మ గుట్టపై లక్ష్మీ దేవత ఆలయం ఉంది. కుడి వైపు ఒక గుండం ఉండగా విడమవైపు శ్రీవారి సముద్రం ప్రస్తుతం సింగోటం రిజర్వాయర్ గా జలకళ తో భక్తులను పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకునే విధంగా ఆహ్లాదకరంగా మహిమానితంగా ఈ ప్రాంతం పచ్చని పైర్లతో చుట్టుముట్టు వ్యవసాయ భూములు ఎక్కడ చూసినా



పచ్చదనంతో నిండి భక్తుల ఆనందాన్ని కలిగిస్తుంది. ఈ ప్రాంతాన్ని పూర్వం నరసింహ భూపాలుడు పరిపాలించినట్లు చరిత్రలు చెబుతున్నాయి. ఈ ఆలయానికి ఎడమవైపు ఆనాడు ఒక రైతు తమ వ్యవసాయ పొలంలో నాగలితో భూమి దున్నుతున్న సందర్భంలో హఠాత్తుగా ఒక రాయి అడ్డు తగిలినట్లు నాగలికి అడ్డు తగిలిన ఆ రాయి తొలగించినా కూడా మళ్లీ మళ్లీ తిరిగి ఆ రైతుకు మా రాయి రూపంలో ఉగ్రపు లక్ష్మీనరసింహస్వామి అడ్డు రావడం ఈ విషయం ఈ ప్రాంతాన్ని పరిపాలించిన నరసింహ భూపాలుడు దృష్టికి రైతు జరిగిన విషయం చెప్పినట్లు పూర్వీకులు అంటున్నారు. ఈ విషయం గమనించిన నరసింగ భూపాలుడు ఎన్నిసార్లు అడ్డు వచ్చిన రాయిని విసిరి దూరం వేసినా కూడా మళ్లీ మళ్లీ రావడం ఆ తర్వాత రాత్రి వేళలో తన మనసులో కలల రూపంలో కనిపించాడని ఆ భూపాలుడు వెంటనే కరుణించి ఆ దైవం ఒకనాటి రాత్రిలో సమయంలో తన మనసులోకి వచ్చిన నరసింహస్వామి ఆలయాన్ని నిర్మించడానికి కంకణం కట్టుకున్నట్టు పురాణాలు ఇతివాసాలు పూర్వీకుల సమాచారం మేరకు తెలుస్తుంది. అప్పటినుంచి అడ్డువచ్చిన లక్ష్మీనరసింహస్వామి రాతిశిల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఆలయ పురోహితులు అప్పటి పూర్వీకులు చెప్పిన మాటల ద్వారా తెలుస్తుంది మొత్తం మీద ఈ ప్రాంతాన్ని ఆనాడు పరిపాలించిన శ్రీ నర్సింగ భూపాలుడు అనే రాజు ఆజ్ఞానించడం దైవభక్తితో ఆలయం నిర్మించినట్లు తెలుస్తుంది. ఈ ఆలయం 1875 ప్రాంతంలో రాణి రత్నమాంబ దేవి ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర ప్రకారం తెలుస్తుంది. ఈ ఆలయానికి ఎదురుగా చిన్న పట్టణం నుంచి లక్ష్మి దేవి విగ్రహాన్ని తెప్పించి లక్ష్మీ దేవమ్మ గుట్ట పైన ప్రతిష్టించిన కూడా చరిత్రలు చెబుతున్నాయి. నరసింహ స్వామి విగ్రహానికి ఎదురుగా లక్ష్మీదేవి అమ్మ గుట్టపై లక్ష్మీదేవి  ఆలయాన్ని భక్తులు ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ తర్వాత జరిగే ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలు కర్ణాటక ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తదితర ప్రాంతాల నుంచి లక్షలాదిమంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటారు. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తుల సౌకర్యం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా తాగునీటి వసతితో పాటు ఉచిత భోజన వసతి నివాస గదులు, రవాణా సౌకర్యం తదితర ఏర్పాటను పూర్తి చేశారు. జనవరి 14 నుంచి ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు 18న నిర్వహించే రథోత్సవం (తేరు) అత్యంత కీలకంగా నిర్వహిస్తారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నాగర్ కర్నూల్ డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో  కొల్లాపూర్ నియోజక వర్గంలోని వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ తో  సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , స్థానిక పోలీస్ సిబ్బంది ఇతర పోలీసు బలగాలు బందోబస్తులో పాల్గొంటారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలయ చైర్మన్ ఫౌండర్ ట్రస్ట్ అధినేత ఆదిత్య లక్ష్మణరావు, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తో పాటు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిజెపి నాయకుడు కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి  సుధాకర్ రావు, తదితర ప్రముఖులు అధికారులు పాల్గొంటారు.

## త్వరలోనే మిగిలిన రెండు గ్యారెంటీలు అమలు: అడ్లూరి లక్ష్మణ్

తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సంక్రాంతి సందర్భంగా ప్రజలకు శుభవార్తలు తెలిపారు. ఆయన చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు హామీలలో నాలుగు ఇప్పటికే అమలు అయ్యాయని, మిగిలిన రెండు త్వరలోనే పూర్తి చేయబడతాయని. ముఖ్యంగా యువ వికాస పథకం ద్వారా విద్యార్థులు, నిరుద్యోగులకు ఆర్థిక సాయం అందించబడనుంది. అలాగే, చేయూత పింఛన్ మొత్తాన్ని రూ. 4,000కి పెంచే హామీ త్వరలో అమలు అవుతుందని మంత్రి తెలిపారు. కొత్త రేషన్ కార్డులు పంపిణీ అవుతున్నాయి, అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా సన్న బియ్యం అందుతోంది. ఈ ప్రకటనల ద్వారా నిరుద్యోగులు, మహిళలు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

=ముఖ ఖశ్రీంశీ: ధీముఅంఱ ఝఱఅయిఱం: 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా బీ జే పి ప్రభుత్వం..

తీవముఱఅఅఅస్త్ర్ షీ స్త్రఖుతీఖత్వవం ఒఱశ్రీశ్రీ ఎవ అఎజూశ్రీవఎవత్వం
మహాలక్ష్మి పథకం: మహిళలకు నెలకు ?2,500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ?500 గ్యాస్ సిలిండర్.
రైతు భరోసా: ప్రతి ఎకరాకు ?12,000, వరి పంటకు ?500 బోనస్.
గృహ జ్యోతి: పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.
ఇందిరమ్మ ఇండ్లు: ఇల్లు లేని పేదలకు ?5 లక్షల సాయం ం స్థలం కేటాయింపు.
యువ వికాసం: విద్యార్థులు, నిరుద్యోగులకు ?5 లక్షలు; త్వరలో అమలు.
చేయూత పథకం: పింఛన్ ?4,000కి పెంపు; త్వరలో అమలు
మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రకటనలతో తెలంగాణలో (ఎవశ్రీఖఅస్త్రుఖు) ప్రజా సంక్షేమానికి కొత్త అంచనాలు ఏర్పడ్డాయి. ఈ పథకాల అమలుతో నిరుద్యోగులు, మహిళలు, పేద కుటుంబాలు, రైతులు నేరుగా లాభపడతారు. గతంలో నిలిచిపోయిన రేషన్ కార్డు పంపిణీ, విద్యుత్, ఇళ్ళు వంటి సమస్యలు కూడా పరిష్కార దిశగా వెళ్లనున్నాయి. సంక్రాంతి పండుగ వేళ, ఈ శుభవార్తలు ప్రజలకు గుణాత్మక మార్పులు తీసుకురాబోతున్నాయని కనిపిస్తోంది.

# అమల్లోకి నో హెల్మెట్ నో పెట్రోల్ రూల్

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ రోడ్డు భద్రతను పెంపొందించేందుకు వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ఇకపై, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తులకు జిల్లా లోని అన్ని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ ఇవ్వడం మానేస్తారు. పెట్రోల్ బంకుల యజమానులు, సిబ్బందికి ఈ ఆదేశాలు ఇప్పటికే జారీ చేయబడ్డాయి. ఈ చర్య వల్ల, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అనే అలవాటు ఏర్పడుతుందని అధికారులు భావిస్తున్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు
రాజన్న సిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అవి సురక్షితంగా మారే విధంగా రోడ్డు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సరైన సూచిక బోర్డులు పెట్టడం వంటి పనులు చేయబడుతున్నాయి. మరిన్ని చర్యలలో నెలవారీ సమీక్షలు, ట్రాఫిక్ నియంత్రణ, డ్రోన్ల పర్యవేక్షణ వంటి విధానాలు కూడా ఉన్నాయి. కలెక్టర్ గరిమ అగర్వాల్ ప్రధానంగా ప్రాణాలను కాపాడే చర్యలు పైన దృష్టి పెట్టారు.

ప్రజల భద్రత కోసం సూచనలు
ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించడం చాలా ముఖ్యమని అధికారులు సూచిస్తున్నారు.

వేగంగా నడపకూడదు
మద్యం సేవించి డ్రైవ్ చేయకూడదు
ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయకూడదు
ఈ కొత్త నిబంధన వలన హెల్మెట్ ధరించడం ఒక పనితీరుగా మారుతుందని భావిస్తున్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణాలను రక్షించడం సాధ్యశీ అవుతుంది.

# తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ దావోస్ వేదికగా ప్రారంభం

## ఈనెల 20న కార్యక్రమం.. హాజరుకానున్న ప్రపంచ ప్రముఖులు
## ప్రపంచంలోనే తొలి ఏఐ ప్రయోగ వేదికగా టీఏఐహెచ్
## తెలంగాణను ఏఐలో గ్లోబల్ లీడర్‌గా నిలపడమే లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఇప్పటిదాకా భారత టెక్నాలజీ రంగానికి కేంద్రంగా ఉన్న తెలంగాణ.. ఇప్పుడు ప్రపంచ నూతన ఆవిష్కరణల రాజధానిగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. దావోస్‌లో తాము కేవలం పెట్టుబడులు మాత్రమే అడగడం లేదని, భాగస్వామ్యాల కోసం స్నేహహస్తం చాస్తున్నామని వివరించారు. ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు మేలు కలయికగా ఉన్న తెలంగాణలో 'ఏఐ' భవిష్యత్తును నిర్మించడానికి ప్రపంచదేశాలను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశంలో పాల్గొనటానికి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్తున్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ (టీఏఐహెచ్) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 20న దావోస్‌లోనే నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో దావోస్‌లో సీఎం పర్యటన లక్ష్యాలను ప్రభుత్వం శుక్రవారం వెల్లడించింది. కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో తెలంగాణను గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టే దిశలో 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ (టీఏఐహెచ్)'ను దావోస్ వేదికగా ప్రారంభిస్తున్నట్టు తెలిపింది. ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన స్వతంత్ర సంస్థగా టీఏఐహెచ్ పని చేస్తుందని.. ఇది ప్రపంచంలోనే తొలి ఏఐ ప్రయోగ వేదికగా నిలుస్తుందని వెల్లడించింది. నాలుగు వ్యూహాత్మక స్తంభాలైన టాలెంట్ ఫౌండ్రీ, ఇన్నోవేషన్ ఇంజిన్, క్యాపిటల్ ఫ్లైవీల్, ఇంపాక్ట్ ల్యాబ్స్‌పై పనిచేస్తుందని తెలిపింది. ఏఐ క్వాంటమ్ కంప్యూటింగ్, చిప్ డిజైన్ వంటి డీప్‌టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలకు చోదక శక్తిగా పని చేసేలా టీఏఐహెచ్‌ను రూపొందించినట్టు వెల్లడించింది. డీప్-టెక్ భవిష్యత్తుకు స్వాగతం పలికేలా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ఇన్నోవేషన్-ఫస్ట్ దృక్పథాన్ని ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రదర్శించనున్నట్టు తెలిపింది.

అత్యాధునిక ఆవిష్కరణల వేదిక..

టీఏఐహెచ్ ద్వారా మౌలిక సదుపాయాలతో డీప్‌టెక్ రంగాలలో అత్యాధునిక ఆవిష్కరణలకు వేదికను సిద్ధం చేస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు పేర్కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వ సంస్థల రూపకల్పన, సులువుగా నిర్వహణకు అనుకూలమైన విధంగా పునర్నిర్మించడం, వేగవంతమైన ప్రయోగాలు, వేగవంతమైన అమలు, ప్రైవేట్ రంగంతో లోతైన భాగస్వామ్యాన్ని టీఏఐహెచ్ సాధ్యం చేస్తుందని తెలిపింది. టీఏఐహెచ్ రూపకల్పనలోనే ప్రత్యేక సామర్థ్యం ఉందని.. వేగవంతమైన సృజనాత్మకతలను ఇది సాధ్యం చేస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సంజయ్ కుమార్ పేర్కొన్నట్టు ప్రకటనలో తెలిపింది. ఇక అత్యాధునిక ఏఐ మోడల్స్, క్వాంటమ్ టెక్నాలజీలు, అధునాతన సెన్సార్ ప్లాట్‌ఫామ్‌లు, సూపర్ హ్యూమన్ ఇంటెలిజెన్స్ వంటి సరికొత్త యుగంలోకి ప్రవేశిస్తున్న సమయంలో ప్రపంచంలో టాప్-20 ఇన్నోవేషన్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలపడం తమ లక్ష్యమని టీఏఐహెచ్ సీఈఓ ఫణి నాగార్జున పేర్కొన్నట్టు వెల్లడించింది.

పెద్ద సంఖ్యలో ప్రముఖుల హాజరు

తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ అధికారిక ప్రారంభ కార్యక్రమం ఈ నెల 20న సాయంత్రం 7 గంటల నుండి 8:30 వరకు దావోస్‌లో మౌంటేన్ ప్లాజా హోటల్‌లో జరుగుతుందని ప్రభుత్వం వెల్లడించింది. పలువురు ప్రభుత్వాధినేతలు, పరిశ్రమల అధినేతలు, టెక్నాలజీ రంగ ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపింది.

# కుమారుల మృతిని తట్టుకోలేక..20 రోజుల్లో దంపతుల ఆత్మహత్య

### ఖమ్మం జిల్లా మిట్టపల్లిలో విషాదం

తల్లాడ, జనవరి 16 : తొమ్మిది నెలల క్రితం గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ఇద్దరు కవల కుమారులను కోల్పోయిన ఆ తల్లిదండ్రులు మనోవేదనతో 20 రోజుల వ్యవధిలో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాదకర ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లిలో జరిగింది. కూలీలుగా పనిచేసే గుత్తికొండ వినోద్‌కుమార్ (పండు), రేవతి దంపతులకు తరుణ్, వరుణ్ కవల కుమారులు. వారు స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నారు. గత ఏప్రిల్ 28న ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్ పేలడంతో.. వినోద్‌కుమార్ అతడి కుమారులు వరుణ్, తరుణ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. తండ్రి కోలుకోగా, హైదరాబాద్ నిలోఫర్, ఉస్మానియా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఏప్రిల్ 29న తరుణ్, 30న వరుణ్ మృతి చెందారు. కుమారుల మరణంతో వినోద్‌కుమార్, రేవతి దంపతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. రేవతి డిసెంబరు 27న ఆత్మహత్యాయత్నం చేయగా.. చికిత్స పొందుతూ ఈ నెల 1న మృతి చెందింది. భార్య, పిల్లలను కోల్పోయి, ఒంటరి తనాన్ని భరించలేక ఈ నెల 7న వినోద్‌కుమార్ (36) ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. చుట్టుపక్కల వారు ఆస్పత్రి కి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందా డు. ఇలా ఓ ప్రమాదం కారణంగా 9నెలల వ్యవధిలో కుటుం బం బలికావడం మిట్టపల్లిలో తీవ్ర విషాదాన్ని నింపింది.



# రైలుపై భారీ క్రేన్ పడి 22 మంది దుర్మరణం

థాయ్‌లాండ్(ఠష్ఖఱఅశ్రీఖఅం)లో ఘోర ప్రమాదం జరిగింది. థాయ్‌లాండ్‌లో కదులుతున్న రైలుపై క్రేన్ జారిపడి పెను ప్రమాదం జరిగింది. నిర్మాణ పనులకు వినియోగించే క్రేన్ పడడంతో రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో 22 మంది మృతిచెందగా, మరో 30 మంది వరకూ గాయపడ్డారు. బ్యాంకాక్‌కు 230 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిఖియో జిల్లాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

హైస్పీడ్ రైలు ప్రాజెక్ట్ కోసం క్రేన్ సాయంతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బ్యాంకాక్ నుంచి ఉబాన్ రచతాని రాష్ట్రానికి వెళ్తున్న రైలుపై నిర్మాణ పనుల్లో ఉపయోగించే క్రేన్ పడింది. ఆ తీవ్రతకు బోగీలు పట్టాలు తప్పాయి. కొన్ని బోగీల్లో మంటలు చెలరేగాయి. పోలీసులు, సహాయ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటలు అదుపులోకి వచ్చినట్లు చెప్పారు. ప్రమాద సమయంలో రైలులో 195 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఘటనపై విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు. హైస్పీడ్ రైలు ప్రాజెక్టులో భాగంగా పని చేస్తున్న నిర్మాణ క్రేన్ ఒక్కసారిగా కూలి రైలు బోగీ పై పడటంతో రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో ఒక బోగీలో స్వల్పంగా మంటలు చెలరేగినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ప్రమాదం జరిగిన సమయంలో రైలులో 150 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.



# వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింతపదును పెడదాం.

## పోరాటాల ఖిల్లా.. ఖమ్మం సభకు కదలండి.
## ఖమ్మం నగరాన్ని ఎర్ర సంద్రంలా మారుద్దాం.
## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.







భద్రాద్రి కొత్తగూడెం/లక్ష్మీదేవిపల్లి / జనవరి 16/ అక్షరం న్యూస్ – : వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింత పదును పెడదామని, ఖమ్మం నగరంలో సిపిఐ శతాబ్ది ముగింపు బహిరంగ సభను వేదికగా చేసుకునేందుకు సంసిద్ధులు కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఈ నెల 18న ఖమ్మం నగరంలో జరిగే శతాబ్ది ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కొత్తగూడెం పట్టణపరిధిలోని వన్నందాస్ గడ్డ, పాతకొత్తగూడెం, బర్మా క్యాంపు, ఫ్యూన్ బస్తి, బూడిదగడ్డ, మేదరబస్తీ, ప్రగతి నగర్, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో అయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మతోన్మాద, కార్పొరేట్ శక్తుల ఆగడాలను అడ్డుకోగల శక్తి కేవలం ఎర్రజెండాకే ఉందన్న విషయాన్ని ఈ వందేళ్ల చరిత్ర నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మంలో ప్రదర్శించబోయే వేలాది మంది క్రమశిక్షణాయుత రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, విప్లవ గీతాల సాంస్కృతిక ప్రదర్శనలు పీడిత వర్గాల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఈ సభను సక్సెస్ చేయాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర, జిల్లా ప్రచార జాతుల ద్వారా విస్తృతంగా ప్రచారం పూర్తిచేశామని, కరపత్రాలు, పోస్టర్లు, మీడియా మాధ్యమాల ద్వారా అన్నివర్గాల ప్రజలకు, ప్రతి గడపకు బహిరంగసభ సమాచారాన్ని చేరవేశామని, లక్షమంది జిల్లా నుంచి స్వచ్ఛందంగా ఖమ్మం తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. సమావేశాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, నాయకులు నూనావత్ గోవిందు, గోపి కృష్ణ, గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, శాపావత్ రవి, మోతిరాం, రాములు తదితరులు పాల్గొన్నారు.

# హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం

- రేపు ఖమ్మంలో సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు
- లక్షలాది మందితో భారీ బహిరంగ సభ
- అరుణ వర్ణంగా భద్రాద్రి జిల్లా కేంద్రం
- భారీ హోర్డింగ్లు, కటౌట్లు, ప్లెక్సీలు
- జిల్లా నుండి 15వేల వాహనాల్లో 70వేల మంది తరలింపు.
- కూనంనేని సారథ్యం, పాషా ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి.





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 16 / అక్షరం న్యూస్ – : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత గడ్డపై 100సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమే గర్వించేలా ఖమ్మం గుమ్మంలో రేపు (ఆదివారం) శత వసంత ఉత్సవాల ముగింపు సభ కనీవినీ ఎరుగని రీతిలో జరగనుంది. ఇందుకోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం అనే నినాదం మార్మోగుతోంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు సారథ్యం, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఆధ్వర్యంలో జిల్లాలో శత వంసత ఉత్సవాల ముగింపు సభవిజయవంతానికి పనులు పూర్తయ్యాయి.

భారత స్వతంత్రాని కంటే ముందే 1925 సం. డిసెంబర్ 26న కాన్పూరులో సిపిఐ ఆవిర్భవించింది. భారత దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలూత నినదించిన ఏకైక పార్టీ సిపిఐ. బానిస సంకెళ్ల నుండి దేశ విముక్తి కోసం సిపిఐ రాజీలేని పోరాటం సాగిస్తుండటంతో తట్టుకోలేని బ్రిటీష్ పాలకులు ఆ రోజుల్లో పార్టీపై నిషేదాన్ని విధించారు. పలు రకాల కుట్ర కేసులు పెట్టి నాయకులను జైళ్ల పాలు చేశారు. అయినప్పటికీ ఎక్కడ బెనుకు; తొనుకు లేకుండా కార్మిక, విద్యార్థి, యువజ, రైతు, మహిళా, తదితర ప్రజా సంఘాలను బలంగా నిర్మించి వెట్టి చాకిరీ, దోపిడీ విముక్తి కోసం రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించింది. ఆ నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలు, త్యాగాలు, రక్త తర్పణాలతో ప్రజలు మెచ్చిన పార్టీగా వారి గుండెల్లో చెరగని మద్ర వేసుకుని ముందుకు సాగుతోంది. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సిపిఐ చేసిన, చేస్తున్న అనేక పోరాటాలు పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపాయి. నిరంకుశ నిజాంకి వ్యతిరేకంగా సాగించిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగాలు చేశారు. భూమి లేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని సిపిఐ పంచింది. ఈ క్రమంలో నిజాం పాలన నుండి సుమారు మూడు వేల గ్రామాలకు విముక్తి కలిగించింది. అదే విధంగా చిన్నరాష్ట్రాలతో అభివృద్ధి సాధ్యమని భావించిన సిపిఐ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తొలినాళ్ల నుండి తన గళాన్ని వినిపించింది. ఆఖరికి తెలంగాణ మలిదశ ఉద్యమంలో పెద్దన్న పాత్ర పోషించి స్వరాష్ట్ర సాధనలో తనదైన పాత్రను కమ్యూనిస్టు పార్టీ పోషించింది. ఈ వందేళ్ల మహత్తర ఉద్యమాల ప్రయాణంలో సిపిఐ చేసిన అనితర త్యాగాలు, అలు పెరగని పోరాటాలు అజరామరం.జిల్లా కేంద్రం అరుణ వర్ణం: ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం అరుణ వర్ణంగా మారింది. లక్ష్మీ దేవిపల్లి మండలం మొదులుకుని, కొత్తగూడెం, చుంచుపల్లి మండలాల్లో ఎర్ర జెండాలు, తోరణాలు రెపరెపలాడుతున్నాయి. అదే విధంగా ఐదు నియోజకవర్గాల్లో ప్రతీ గ్రామంలో సిపిఐ జెండాలు, తోరణాలు ఉత్సవ శోభకు అద్దం పడుతున్నాయి. జిల్లా కేంద్రం కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ ఆర్చీ ఆకట్టుకుంటోంది. ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన హోర్డింగ్ ఉత్సవ సందడిని మరింత రెట్టింపు చేస్తోంది. మరో ప్రక్క విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన నిలువెత్తు బోర్డులు ఆకట్టుకుంటుండగా, విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు మరింత ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ సైన్ బోర్డులు రాత్రి వేళల్లో విద్యుత్ కాంతులను వెదజల్లుతుండగా ఆ ప్రాంతమంతా అరుణ వర్ణాన్ని సంతరించుకుంటోంది.జిల్లా నుండి 70 వేల మంది : ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైధానంలో సిపిఐ శంత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా 70 వేల నుండి 1 లక్ష మంది వరకు తరలుతున్నారు. ఇందుకోసం 15వేల వాహనాలు జిల్లా వ్యాప్తంగా కదులుతున్నాయి. వాహనాల సమకూర్పుకు సంబంధించిన పనులు ఇప్పటికీ పూర్తయ్యాయి. ఆయా ప్రాంతాల సిపిఐ నాయకత్వం పనుల్లో నిమగ్నమై ఉంది. 18వ తేదిన ఖమ్మంలో భారీ ప్రదర్శన సాగనుంది. ఇందు కోసం ఖమ్మం జిల్లా కేంద్రం నలుమూలల నుండి నాలుగు భారీ ర్యాలీలు సభా ప్రాంగణానికి పోటెత్తనున్నాయి. ఈ సందర్భంగా 10వేల మంది జనసేవాదళ్ రెడ్పర్ట్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అనంతరం కళాశాల మైధానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నారు.

జిల్లా కేంద్రం అరుణ వర్ణం: ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం అరుణ వర్ణంగా మారింది. లక్ష్మీ దేవిపల్లి మండలం మొదులుకుని, కొత్తగూడెం, చుంచుపల్లి మండలాల్లో ఎర్ర జెండాలు, తోరణాలు రెపరెపలాడుతున్నాయి. అదే విధంగా ఐదు నియోజకవర్గాల్లో ప్రతీ గ్రామంలో సిపిఐ జెండాలు, తోరణాలు ఉత్సవ శోభకు అద్దం పడుతున్నాయి. జిల్లా కేంద్రం కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ ఆర్చీ ఆకట్టుకుంటోంది. ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన హోర్డింగ్ ఉత్సవ సందడిని మరింత రెట్టింపు చేస్తోంది. మరో ప్రక్క విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన నిలువెత్తు బోర్డులు ఆకట్టుకుంటుండగా, విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు మరింత ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ సైన్ బోర్డులు రాత్రి వేళల్లో విద్యుత్ కాంతులను వెదజల్లుతుండగా ఆ ప్రాంతమంతా అరుణ వర్ణాన్ని సంతరించుకుంటోంది

జిల్లా నుండి 70 వేల మంది ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైధానంలో సిపిఐ శంత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా 70 వేల నుండి 1 లక్ష మంది వరకు తరలుతున్నారు. ఇందుకోసం 15వేల వాహనాలు జిల్లా వ్యాప్తంగా కదులుతున్నాయి. వాహనాల సమకూర్పుకు సంబంధించిన పనులు ఇప్పటికీ పూర్తయ్యాయి. ఆయా ప్రాంతాల సిపిఐ నాయకత్వం పనుల్లో నిమగ్నమై ఉంది. 18వ తేదిన ఖమ్మంలో భారీ ప్రదర్శన సాగనుంది. ఇందు కోసం ఖమ్మం జిల్లా కేంద్రం నలుమూలల నుండి నాలుగు భారీ ర్యాలీలు సభా ప్రాంగణానికి పోటెత్తనున్నాయి. ఈ సందర్భంగా 10వేల మంది జనసేవాదళ్ రెడ్పర్ట్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అనంతరం కళాశాల మైధానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నారు.

ఈ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్జిత్ కౌర్, జి.కె.కాంగో, రామకృష్ణ పాండ, అనీరాజా, గిరీష్ శర్మ, కె ప్రకాష్ బాబు, సందోష్ కుమార్, ఎంపి సంజయ్ కుమార్, వల్లా వెంకటరెడ్డి, కె రామకృష్ణ, పల్లబ్ సేన్ గుప్త, సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె నారాయణ తదితరులు హాజరు కానున్నారు.

## కోరుట్ల ఈద్గా కమిటీకి ఘన సన్మానం



**జగిత్యాల జిల్లా/కోరుట్ల/ జనవరి 16 / అక్షరం న్యూస్:**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గురువారం మజీద్–ఏ–ఉస్మాన్లో ఈద్గా కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈద్గా కమిటీ కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎం.ఏ. అస్రార్ గత 12 సంవత్సరాలుగా ఈద్గా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని సభ్యులు కొనియాడారు. ఈద్గా అభివృద్ధితో పాటు ఈద్గా ప్రాంగణంలోని మజీద్–ఏ–ఉస్మాన్ అభివృద్ధి పనుల్లో కూడా ఆయనతో పాటు కార్యవర్గ సభ్యులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కమిటీ చేస్తున్న సేవలను గుర్తించి ప్రస్తుత కార్యవర్గాన్ని యథావిధిగా మరో మూడు సంవత్సరాల పాటు కొనసాగించాలని సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు అధ్యక్షులుగా ఎం.ఏ. అస్రార్, కార్యదర్శిగా మహమ్మద్ నయీముద్దీన్, ఉపాధ్యక్షులుగా ముజఫర్ అహ్మద్ (సజ్జు), కోశాధికారిగా హమీదుద్దీన్ అన్వర్లను కొనసాగించాలని తీర్మానించారు.

అనంతరం కోరుట్ల మైనారిటీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈద్గా కమిటీని ఘనంగా సన్మానించారు. కమిటీ చేసిన అభివృద్ధి పనులను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త, మైనారిటీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీ, లీగల్ అడ్వైజర్ అన్నస్, జాయింట్ సెక్రెటరీ యూసుఫ్, సాదిక్, సోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్ణ కార్యక్రమం ప్రారంభం




జగిత్యాల జిల్లా/ఇబ్రహీంపట్నం/ జనవరి 16/ అక్షరం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు, అలాగే జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచనలతో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్ణ కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్దండి గ్రామపంచాయతీ వద్ద ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులు, ప్రజలకు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు.

ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో పోలీసులకు సహకరించాలని ఎస్సై అనిల్ కోరారు.

## ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.



**జగిత్యాల జిల్లా / ధర్మపురి / జనవరి 16 / అక్షరం న్యూస్ –:**

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో రానున్న మున్సిపాలిటీ ఎన్నికలపై పార్టీ నాయకులు దిశానిర్దేశం చేశారు. ముఖ్య అతిథులు హాజరైన మాజీ ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు మరియు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పార్టీ ఆపద సమయంలో అండగా ఉన్న వారిని పార్టీ తప్పని సరిగా ఆదుకుంటుందని అన్నారు. పార్టీ మారిన వారి గురించి బాధపడాల్సిన అవసరం లేదని, బిఆర్ ఎస్ ఉద్యమ పార్టీ, ఇలాంటి ఒడిదుడుకులు చూసిన పార్టీ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు. రానున్న ఎన్నికల వ్యూహాలను, ప్రజల సమస్యలను చర్చించి గెలుపు మార్గాల్లో ముందుకు సాగాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్

**పది రోజులపాటు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు**

**ప్రజల భాగస్వామ్యంతోనే ప్రమాదాలకు చెక్**

**పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి**

**దొమ్మటి రాజేష్ పెద్దపల్లి అక్షరం ప్రతినిధి;**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్ణ అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని రూపొందించామని పెద్దపల్లి జిల్లా పోలీస్ కమిషనర్ భూక్య రామ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పది రోజులపాటు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.
ఈ సందర్భంగా డీసీపీ భూక్య రామ్‌రెడ్డి గురువారం అక్షరం ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడుతూ, ఈ కార్యక్రమం వెనుక ఉన్న ఆలోచన, అమలు విధానం, లక్ష్యాలను వివరించారు.

రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ గట్టి దృష్టి

ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని డీసీపీ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు.
ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్ణ కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు.

పది రోజుల ప్రణాళికతో కార్యాచరణ

ఈ అవగాహన కార్యక్రమాన్ని ఒకటి రెండు రోజులకు పరిమితం చేయకుండా, పది రోజులపాటు నిరంతరంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని డీసీపీ వివరించారు.
గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.
పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

విద్యార్థులు, యువతే మార్పుకు నాంది

రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని డీసీపీ తెలిపారు.
పాఠశాల, కళాశాల విద్యార్థులతో సమావేశాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రత నిబంధనలు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించామని చెప్పారు.
భవిష్యత్తులో వాహనాలు నడిపే వారే ఈ యువత కావడంతో, ఇప్పుడే అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు.



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని డీసీపీ ఆవేదన వ్యక్తం చేశారు.
అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటూనే, అవగాహన ద్వారా మార్పు తీసుకురావాలని పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.
మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జైలు శిక్ష, జరిమానాలు తప్పవని, ప్రాణాలకు విలువ కట్టలేమని ప్రజలు గ్రహించాలని ఆయన అన్నారు.

బాధిత కుటుంబాల అనుభవాలు హృదయాన్ని కదిలిస్తున్నాయి

'అరైవ్ అలైవ్ణ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులతో, గాయపడిన బాధితులతో నేరుగా మాట్లాడుతున్నామని డీసీపీ తెలిపారు.
వారి అనుభవాలు, బాధలు వింటే ఎవరి హృదయమైనా కదిలిపోతుందని, ఇది ప్రజల్లో ఆలోచన మార్పుకు దోహదపడుతుందని చెప్పారు.
ఈ ప్రత్యక్ష సంభాషణల ద్వారా ప్రజల్లో బాధ్యత భావం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు.
అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే విజయం
ఈ కార్యక్రమంలో పోలీసులు మాత్రమే కాకుండా మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, డ్రైవర్లు, రైతులు, వ్యాపారులు, మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములుగా ఉండాలని డీసీపీ కోరారు.
రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు.

అరైవ్ అలైవ్ణ ఒక ఉద్యమంగా మారాలి

ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని డీసీపీ భూక్య రామ్‌రెడ్డి స్పష్టం చేశారు.
ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. జిల్లాలో ఒక్క ప్రాణం కూడా అనవసరంగా పోకుండా చూడాలన్నదే 'అరైవ్ అలైవ్ణ కార్యక్రమ ఆత్మ అని డీసీపీ తెలిపారు.

## ప్రజాపక్షం వహిస్తున్న అక్షరం దినపత్రిక

**–అక్షరమే ఆయుధంగా దూసుకెళ్తున్న అక్షరం దినపత్రిక**
**–అక్షరం దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 15 అక్షరం న్యూస్ :**
నిత్యం వినూత్న కథనాలతో ప్రజల సమస్యలను నిర్భయంగా వెలికి తీస్తూ, ప్రజాపక్షం వహిస్తూ ముందుకు సాగుతున్న అక్షరం దినపత్రిక ప్రజల మన్ననలు పొందుతోందని పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ భూక్య రామ్ రెడ్డి ప్రశంసించారు. అక్షరమే ఆయుధంగా ప్రజా హితాన్ని కాపాడుతున్న అక్షరం దినపత్రిక సమాజంలో చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.గురువారం పెద్దపల్లి డీసీపీ కార్యాలయంలో అక్షరం దినపత్రిక రూపొందించిన 2026 సంవత్సరపు క్యాలెండర్‌ను ఆయన అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా కీలకమైన నాలుగో స్తంభమని, ముఖ్యంగా ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లే బాధ్యతాయుత పాత్రను అక్షరం దినపత్రిక సమర్థంగా నిర్వర్తిస్తోందన్నారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిజాయితీగా, నిర్భయంగా ప్రచురిస్తూ పరిష్కార దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించడంలో అక్షరం దినపత్రిక ముందుంటోందని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలు, న్యాయం, అవగాహన పెంపొందించేలా కథనాలు రూపొందించడం అభినందనీయమన్నారు.
అక్షరం దినపత్రిక భవిష్యత్తులో కూడా ఇదే ప్రజాపక్ష ధోరణితో కొనసాగుతూ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీసీపీ ఆకాంక్షించారు. అక్షరం యాజమాన్యం, సంపాదక బృందం, పాత్రికేయుల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో అక్షరం దినపత్రిక పెద్దపల్లి ప్రతినిధి దొమ్మటి రాజేష్ పాల్గొన్నారు

## నోబెల్ హై స్కూల్ కరస్పాండెంట్ మోహన్ రాజాకి డాక్టరేట్



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 15 అక్షరం న్యూస్;**
పెద్దకలువల నోబెల్ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీ ఎర్రోజు మోహన్ రాజా కి న్యూఢిల్లీలోని గ్లోకల్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసి ఘనంగా సత్కరించింది.
వృక్షశాస్త్ర విభాగంలో గత ఐదు సంవత్సరాలుగా మంచినీటి కుంటల సంరక్షణపై విస్తృత పరిశోధన నిర్వహించిన శ్రీ మోహన్ రాజా గారు, ఈ అంశంపై అనేక పరిశోధనా వ్యాసాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో ప్రవేశపెట్టారు.
మంచినీటి కుంటల సంరక్షణ విధానాలు -- సవాళు ,, సాధ్యమైన పరిష్కారాలు అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ డిగ్రీ లభించింది.
అలాగే వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి 2019లో ఎం.ఫిల్ పూర్తి చేసిన ఆయన, ప్రొఫెసర్ కృష్ణారెడ్డి గారి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేయడం విశేషం.
ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, నోబెల్ హై స్కూల్ సిబ్బంది శ్రీ మోహన్ రాజా గారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యారంగంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని పలువురు ప్రశంసించారు.

## మండేపల్లిలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్

**–విజేతలకు బహుమతులు అందించిన సర్పంచ్ గాధగోని సాగర్**

**రాజన్న సిరిసిల్ల, జనవరి -15 (అక్షరం న్యూస్):**
సంక్రాంతి సంబరాలలో భాగంగా మండేపల్లి గ్రామంలోని యువకులలో క్రీడ స్ఫూర్తిని పెంచేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టైటాన్ టైగర్స్ కెప్టెన్ నరేందర్ టీం గెలుపొందారు. మాస్టర్ బ్లాస్టర్ టీం యాస రాజేష్ రన్నరప్ అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాధగోని సాగర్ మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా యువకులకు క్రికెట్ పోటీలు ఫ్రెండ్లీ వాతావరణం లో కొనసాగుతున్న యన్నారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ యాస సందీప్, వార్డ్ మెంబెర్స్ అమర గొండ ప్రభుదాస్, దేవదాస్,మధు శశికుమార్, ఆర్గనైజషన్ కృష్ణ రెడ్డి,రాము, నరేష్,దుర్గరెడ్డి,కుమార్, కొండయ్య, క్రాంతి, రవి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## అల్మాస్పూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్



**రాజన్న సిరిసిల్ల, జనవరి -15 (అక్షరం న్యూస్):**
ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సింగర వేణి కృష్ణ హరి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్మాస్పూర్ గ్రామస్తులు, యువతతో పాటు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో విజయం సాధించిన జట్లకు బహుమతులు అందజేశారు.ఫస్ట్ ప్రైజ్‌గా గోల్డ్ మెడల్ సెకండ్ ప్రైజ్‌గా సిల్వర్ మెడల్స్ థర్డ్ ప్రైజ్‌గా పెన్నులు అందజేశారు.ఈ క్రీడా కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చిందని గ్రామస్తులు తెలిపారు.

## జిల్లా కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

**–ప్రతి ఇంటి ముందు రంగుల హరివిల్లులు..**

రాజన్న సిరిసిల్ల, జనవరి -15 (అక్షరం న్యూస్):

తెలుగు రాష్ట్రాల ప్రజలకు అతి పెద్ద పండుగ సంక్రాంతి. ప్రతి సంవత్సరం జనవరిలో ఈ పండుగను 4 రోజులపాటు అంటే బోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమగా జరుపుకోవడం ఆనవాయితీగా. ఈ ఒక్కో రోజుకు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. అందరూ ఈ నాలుగు రోజులను ఒక వేడుకలా జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, బోగి మంటలు, పిల్లలపై భోగి పండ్లు పోయడం, గాలిపటాలు, కోడి పందాలు, కొత్త బట్టలు, చుట్టాలు, పిండివంటలతో ప్రతి ఇల్లు సందడిగా మారుతుంది. అందుకే సంక్రాంతి వచ్చిందంటే చాలా పట్టణాల కంటే ఎక్కువగా పల్లెలు కళకళలాడతాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం రోజు మకర సంక్రాంతి వేడుకలు అత్యంత సంబరంగా ప్రజలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు చిన్నారులు ఇంటిముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ , చిన్నారులు గాలిపటాలు ఎగరవేస్తూ ఆనందంగా గడిపారు.



## నిన్నటి స్నేహం నేటి గౌరవం.

**రచ్చ రవి నివాసంలో మహమ్మద్ ఆయుబ్ కి ఘన సన్మానం.**







**హన్మకొండ జిల్లా / హన్మకొండ / జనవరి 16 / అక్షరం న్యూస్ -:**
హనుమకొండ రాయపుర లోని ప్రముఖ హాస్యనటుడు మరియు వరంగల్ మున్సిపాలిటీ స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్ రచ్చ రవి నివాసంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఆయుబ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.
రచ్చ రవి కమెడియన్‌గా ఎదగక ముందు వరంగల్ మున్సిపాలిటీలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన సమయంలో, అదే కాలంలో ప్రస్తుత వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఆయుబ్ కాంగ్రెస్ పార్టీ లో చిన్న కార్యకర్తగా ఉన్నారు. ఆ రోజుల్లో ఇద్దరి మధ్య ఏర్పడిన స్నేహబంధం ఇప్పటికీ అలాగే కొనసాగుతుంది, రచ్చ రవి తన ప్రతిభతో సినీ రంగంలో మరియు జబరదస్త్ తో గుర్తింపు తెచ్చుకొని, ప్రస్తుతం వరంగల్ మున్సిపాలిటీ స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న రచ్చ రవి ఒకవైపు... మరోవైపు ప్రజాసేవలో నిరంతరం ముందుండి ప్రజల కష్టసుఖాలలో కార్యకర్తలకు అండగా ఉండి ఇంటి పేరునే కాంగ్రెస్ గా మార్చుకొని అందరికి కాంగ్రెస్ అయూబ్ గా సూపరిచితుడై కార్యకర్త నుండి చారిత్రాత్మకంగా వరంగల్ జిల్లా కు అధ్యక్షుడు అవడం అభినందనీయం. ఇద్దరు అటు రచ్చ రవి ఇటు అయూబ్ ఎదిగిన తీరు గర్వనీయం అని ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుతూ తమ గత స్మృతులను నెమరు వేసుకోవడం జరిగింది. రచ్చ రవి తల్లితండ్రులతో పాటు వరంగల్ జిల్లా కళాకారుడు జిల్లా అధ్యక్షుడు అయూబ్ ను సన్మానించుకోవడం జరిగింది.

# దేశ సంపద రక్షణలో కమ్యూనిస్టులు..

- చారిత్రిక ఘటనలో భాగస్వాములు కండి..
- మా నినాదాలే పరిపాలనా నిర్ణయాలు..
- స్వేచ్ఛను హరిస్తున్న కేంద్ర పాలకులు..
- మీడియా సమావేశంలో కూనంనేని




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 (అక్షరం న్యూస్)

ఖమ్మం: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే సభ చరిత్రలో నిలిచి పోనుందని, ఈ చారిత్రిక ఘటనలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఖమ్మం ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఖమ్మం సభ కమ్యూనిస్టుల పురోగమనానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం నినాదం లక్ష్యంతో పోరాడిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఆయన తెలిపారు, అధికారంలో ఉన్నా లేకున్నా మా నినాదాలే పాలకుల విధాన నిర్ణయాలుగా మారాయని గతంలో బ్యాంకుల జాతీయకరణ, మిగులు భూముల పంపిణీ, దున్నే వానికే భూమి సహా పలు సంక్షేమ పథకాలు, కమ్యూనిస్టు నినాదాలు, పోరాటాల కారణంగానే చట్టాలుగా మారి అమలయ్యాయని కూనంనేని తెలిపారు. 21వ శతాబ్దంలోనూ జాతీయ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనన్నారు. దేశ సంపద రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణను కమ్యూనిస్టులు బాధ్యతగా స్వీకరించారని కమ్యూనిస్టులు లేకుంటే ఎలసి, బ్యాంకులు, రైల్వేలు, కోల్ ఇండియా సహా దేశీయ సుప్రసిద్ధ సంస్థలు ఎప్పుడో ప్రైవేట్ శక్తుల పరమయ్యేవని సాంబశివరావు తెలిపారు. కమ్యూనిస్టుల పోరాటం ప్రజాసంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసమేనన్నారు. ఏ స్వేచ్ఛ కోసం పోరాడి స్వాతంత్ర్యం తెచ్చుకున్నామో అదే స్వేచ్ఛను బిజెపి హరించివేస్తుందన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థి, యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఐ పోరాడుతుందన్నారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కే క్రమంలోనే పాలకులు యూనియన్ల రద్దు అంటున్నారని మరో పక్క అర్బన్ నక్సలైట్ ముద్ర వేసి నిర్బంధిస్తున్నారని ఆరోపించారు. 1925లో సిపిఐ ఆవిర్భావించిన తర్వాత నిర్బంధాల నడుమ నిషేధానికి గురైందని కమ్యూనిస్టుల భావాజాలంతో అనేక మంది కాంగ్రెస్లో చేరి సోషలిస్టుసిపిఐ పోరాడుతుందన్నారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కే క్రమంలోనే పాలకులు యూనియన్ల రద్దు అంటున్నారని మరో పక్క అర్బన్ నక్సలైట్ ముద్ర వేసి నిర్బంధిస్తున్నారని ఆరోపించారు. 1925లో సిపిఐ ఆవిర్భావించిన తర్వాత నిర్బంధాల నడుమ నిషేధానికి గురైందని కమ్యూనిస్టుల భావాజాలంతో అనేక మంది కాంగ్రెస్లో చేరి సోషలిస్టువిభాగం ఏర్పాటు చేసి పోరాటం చేశారని కూనంనేని తెలిపారు. ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదం కమ్యూనిస్టు నాయకుడు అస్లాత్ మహని తొలిసారి ఇచ్చాడని ఆ నినాదాన్ని భగత్సంగ్ విశ్వవ్యాపితం చేశాడన్నారు. కమ్యూనిస్టుల ప్రత్యామ్నాయమే సరైన ప్రత్యామ్నాయమని ఆయన తెలిపారు. చిట్టగాంగ్, గదర్, తెబగా, వాయిలార్, పోనప్ప సహా పలు పోరాటాలను నిర్వహించిన వారంతా సిపిఐలో చేరారన్నారు. మీరట్, కాన్పూర్, విషాద సహా పలు కుట్ర కేసులను ఎదుర్కొని నిలబడ్డ సిపిఐ మరో వందేళ్లయినా ప్రజల పక్షాన నిలబడేందుకు సిద్దమేనని సాంబశివరావు తెలిపారు. వందేళ్ల వేడుక భవిష్యత్తు పోరాటలకు స్ఫూర్తిని ఇవ్వనుందన్నారు.

### రెండవ శతాబ్దంలోనూ ప్రజా పోరాటాలు: ప్రకాష్ బాబు

శతాబ్ద కాలం పాటు పోరాటం సాగించిన సిపిఐ రెండవ శతాబ్దంలోనూ ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని సిపిఐ జాతీయ కార్యదర్శి ప్రకాష్బాబు తెలిపారు. మీడియా సమావేశంలో ప్రకాష్ బాబు మాట్లాడుతూ 2024 డిసెంబర్ 24 శతాబ్ది ఉత్సవాలు కాన్పూర్లో ప్రారంభమయ్యాయని ముగింపు కమ్యూనిస్టు ఖిల్లా ఖమ్మంలో ముగుస్తున్నాయన్నారు. శతాబ్ద కాలం ప్రజల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం పనిచేశామని అదే సిద్ధాంతం, లక్ష్యంతో భవిష్యత్తులోనూ పోరాడతామన్నారు. మతోన్మాద శక్తులను నిలువరించే శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు.

### మూడు ప్రదర్శనల ద్వారా సభా స్థలికి బాగం

మూడు ప్రదర్శనల ద్వారా ప్రజలు బహిరంగ సభా స్థలికి చేరుకుంటారని ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. పెవిలియన్ మైదానం నుంచి జనసేవాదళ్ ప్రదర్శన ప్రారంభమవుతుందని దీనికి రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, బాగం హేమంతరావు, నాయకత్వం వహిస్తారని తర్వాత కళాకారుల వృత్తి సంఘాల ప్రదర్శన ఉంటుందన్నారు. రెండవ ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం నుంచి ప్రారంభమవుతుందని దీనికి జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎసి, సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మూడవ ప్రదర్శన నయాబజార్ కళాశాల కాల్వొడ్డు నుంచి ప్రారంభమవుతుందని దీనికి ఏపి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి దండి సురేష్ నాయకత్వం వహిస్తారని హేమంతరావు తెలిపారు. మూడు ప్రదర్శనలు సరిగ్గా మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతాయని ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద మూడు ప్రదర్శనలకు జాతీయ నాయకులు స్వాగతం పలికేందుకు వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కళారూపాల ప్రదర్శనకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్ కె జానిమియా, కొండపర్తిగోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లెమెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సభా వేదికను పరిశీలించిన కూనంనేని, బాగం



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16( అక్షరం న్యూస్)

ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ జరిగే ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో సభా స్థలిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి బాగం హేమంతరావు పరిశీలించారు. పూర్తి డిజిటల్ వేదిక కావడంతో తగు సూచనలు చేశారు. అతిథుల ప్రవేశంకు సంబంధించి -ఏర్పాట్లను పరిశీలించారు. మూడు ప్రదర్శనలు ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద ఏకమై సభా స్థలిలోకి ప్రవేశించే మార్గాన్ని -పరిశీలించారు. నిర్వాహకులకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

## తెలంగాణ ముచ్చట్లు' క్యాలెండర్ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 (అక్షరం న్యూస్)

తెలంగాణ ముచ్చట్లు తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మీడియా కూడా బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.పత్రికా విలువలను కాపాడుతూ, నిష్పక్షపాతంగా వార్తలను అందిస్తున్న 'తెలంగాణ ముచ్చట్లు' యాజమాన్యానికి, ప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. "చివరగా, తెలంగాణ ముచ్చట్లు పత్రికా యాజమాన్యం పత్రికను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలని, ప్రజల పక్షాన నిలబడాలని మంత్రి ఆకాంక్షిస్తూ, పత్రికా సిబ్బంది అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ, తెలంగాణ ముచ్చట్లు బ్యూరో చీఫ్ మదార్ సాహెబ్, రిపోర్టర్ నజీర్ మరియు ఇతర ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## తుంబూరు దయాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మల్లిబాబు యాదవ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 వైరా (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్ ఛార్జ్ తుంబురు దయాకర్ రెడ్డిని వారి కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలలో ప్రశాంత వాతావరణం తో, ప్రతి ఒక్కరూ ముఖ్యంగా రైతన్నలు సంక్రాంతి పండుగ తో సహా ప్రతి ఒక్క ఉత్సవాలను ఆనందంతో గడుపుకోవాలని ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి తెలిపారు. అంతకుముందు మల్లి బాబు యాదవ్ దంపతులు పండితాపురం గ్రామంలో ని స్వగృహంలో అభిమానులు కార్యకర్తలు, కుటుంబ సభ్యుల సమక్షంలో సంక్రాంతి పండుగ సంబరాలు, గంగిరెద్దు ఆటలు జరుపుకున్నారు. రైతులకు సాంప్రదాయకరమైన ఈ సంక్రాంతి పండుగను పాడిపంటలతో, కుటుంబంతో, గంగిరెద్దుల ఆటలతో హరిదాసుల సంకీర్తనలతో పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ఈ పండుగ నుండి సూర్యుడు మకర రాశిలోకి, ఉత్తరాయణం నుండి దక్షిణాయనమునకు ప్రవేశించే సందర్భమున జరిగే సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో సంతోషం ఉండాలని మల్లి బాబు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతుబంధు ద్వారా డబ్బులు ఎకౌంట్లోకి జమ జరుగుతుందని, బీసీ ఎస్సీ ఎస్టీలకు కొత్తగా పథకాలు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మనేపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల అన్నపూర్ణ మేకల మహేష్ బాబు, లీలా, కవిత మేకల లక్ష్మీనారాయణ ఎస్ కే రబ్బానీ పాషా, దేరంగుల తిరపయ్య, రాధాకృష్ణ, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.



## వాడవాడలా ఘనంగా ముళ్ళపాటి జన్మదిన వేడుకలు....

- ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలోవైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు జన్మదిన వేడుకలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి/ 15 వైరా (అక్షరం న్యూస్)

జిల్లా కాంగ్రెస్ పార్టీనాయకులు, వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములుజన్మదిన సందర్భంగా వైరా మున్సిపాలిటీలో వాడవాడలా ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు ఆయనకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వైరా మున్సిపాలిటీ

మాజీ వైస్ గా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నిస్వార్థ కాంగ్రెస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో అతను సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తున్నారు. వారు ఇలానే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా సేవలో ఎప్పుడు ముందుండాలని వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిరియాల శీను, పటాన్ హైమద్ ఖాన్, వెలిశెట్టి మోహన్, బాడిస రవికుమార్, ప్రశాంత్, బత్తుల రవితేజ, షేక్ మోయిన్ పాషా, గోపిశెట్టి నరసింహారావు, బానోత్ ఫణి కుమార్, హరీష్, కోరే పుల్లయ్య, షేక్ రహిమాన్, బట్టలకి ధనుష్, ప్రణయ్ తేజ, ప్రణయ నాయుడు, అమన్, పార్ధు, గుప్తా అక్కిశెట్టి నాగు, అక్కిశెట్టి పూరి, తోట రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 18న పాలేరుకు సీఎం రేవంత్ రెడ్డి..

- మద్దులపల్లిలో వర్చువల్ గా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం..
- జయప్రదం చేయాలని మంత్రి పొంగులేటి పిలుపు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 15 (అక్షరం న్యూస్)

పాలేరు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న (ఆదివారం) జిల్లా లో పర్యటించనున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు... ప్రారంభోత్సవాలను మద్దులపల్లిలో వర్చువల్ గా చేయనున్నారు. ఈ పర్యటనను పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కోరారు.అభివృద్ధి పనుల వివరాలు..కూసుమంచి : 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన.మద్దులపల్లి : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ మరియు నర్సింగ్ కాలేజీ ప్రారంభోత్సవం. జేఎన్టీయూ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన.లింక్ కెనాల్ : మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ (గ్రావిటీ పథకం) నిర్మాణ పనులకు శంకుస్థాపన.త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సన్నాహక సమావేశసభను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహిస్తారు.

### భారీగా తరలిరావాలని పొంగులేటి పిలుపు..

ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాలకు ఏదులాపురం మున్సిపాలిటీతో పాటు పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సీఎం పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి కోరారు.

## మూడు తరాలు మురిసిపోయేలా

# ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనం..

- మర్చిపోలేని జ్ఞాపకాలుగా ఆడబిడ్డల ఆనందాలు, తోటి కోడళ్ళ వంటకాలు.
- స్ఫూర్తినిచ్చిన తాతల ప్రసంగాలు, అత్తల గొప్ప జ్ఞాపకాలు.
- అలరించిన పిల్లల నృత్యాలు.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 వైరా (అక్షరం న్యూస్)

నలుగురు దగ్గర కూడి నాలుగు నిమిషాలు మాట్లాడుకోలేని ఈ ఉరుకుల పరుగుల యుగంలో, ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 250 మంది మూడు తరాల పిల్లలంతా ఓచోట చేరితే... అది ఓ అద్భుతమైన దృశ్యం. అలాంటి మహాద్భుతానికి వేదికయింది కనకగిరి సిరిపురం .సంక్రాంతి పండగ పర్వదినాన ఐనాల గురవయ్య- కనకమ్మ కుటుంబ సభ్యులందరూ కనకగిరి సిరిపురం లోని మట్టూరి వీరయ్య గారి మామిడి తోటలో ఈ మహా అద్భుతానికి శ్రీకారం చుట్టారు. వేరువేరు రాష్ట్రాల్లో ఉన్న కుటుంబ సభ్యులందరూ ఒక్కటై ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. మూడు తరాల పిల్లలందరూ ఓచోట చేరి ఐదు తరాల తమ కుటుంబాలకు ల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నారు అనంతరం మూడవ తరంలోని పెద్దలను ఐదవ తరం పిల్లలంతా కలిసి ఘనంగా సన్మానించారు ఆ తర్వాత జరిగిన శారీరక మానసిక క్రీడలతో మామిడి తోట ఒక్కసారిగా ఒళ్లంతా కళ్ళు చేసుకుని ఈ మహా దృశ్యాన్ని చూసింది. తాము ఎలా ఎదిగింది నాటి కష్టాలను ఎలా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగింది స్ఫూర్తిదాయకంగా మూడవ తరం వారి మాటలు నేటి తరానికి స్ఫూర్తినిచ్చాయి పిల్లలు సాధించిన విజయాలు వారి వారి వృత్తులు సాధిస్తున్న గొప్ప కార్యాలను విని పెద్దతరం వృద్ధులు వింటూ వదులు లేని ఆనందాన్ని పొందారు పెళ్లిళ్ల అత్తవారింటికి వెళ్ళిన ఆడబిడ్డలు అందరూ ఓచోట చేరి కోడళ్ళతో అన్నలతో కలిసి ఆటలాడి ఉద్వేగమైన లక్షణాలను అనుభవించారు. అమ్మానాన్నల కష్టాలు తమ చిన్ననాటి చిలిపి చేష్టలు వారి పిల్లలతో పంచుకోవడం మర్చిపోలేని గొప్ప జ్ఞాపకంగా పదిలపరుచుకున్నారు. గురవయ్య- కనకమ్మల వంశ పూర్వీకుల పిల్లలంతా పలు ప్రాంతాల నుండి ఓచోట చేరి రోజంతా ఆనందంగా గడిపారు. ఇది చూసిన గ్రామస్తులంతా ఐదవ తరం పిల్లల గొప్ప ఆలోచనను అభినందించారు. ఇట్లాంటి మహా సమ్మేళనాలు ఐక్యతను సూచిస్తాయని కొనియాడారు. కుటుంబీకులంతా ఇలా ఓ చోట చేరి ఒకరికొకరు మేమున్నామంటూ వెన్ను తట్టి ప్రోత్సహించుకోవడం అందరికీ ఆదర్శమన్నారు. ఈ మహా సమ్మేళనానికి ఐనాల వంశీయులు రెండు తెలుగు రాష్ట్రాల్లోని తిరువూరు, పీకే బంజార, అమ్మపాలెం ,ఎల్లంపేట, మహబూబాబాద్, మరిపెడ, అబ్బాయి పాలెం, చల్లంచర్ల, తదితర ప్రాంతాల నుండి హాజరయ్యారు. అందరూ కలిసి సమిష్టిగా పలు రకాల వంటకాలను తయారుచేసి ఆత్మీయంగా కలిసి కూర్చొని తిన్నారు. అనంతరం ఆత్మీయ సన్మానాలను ఘనంగా నిర్వహించి ఒకరికొకరు తోడుగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు.

# కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 (అక్షరం న్యూస్)

హైదరాబాద్:నెక్లెస్ రోడ్ లోని స్ఫూర్తి స్థల్ వద్ద కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి 84వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి హాజరై.. ఘన నివాళులర్పించారు. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్ రెడ్డి పాత్ర కీలకమైందని, రాజకీయాల్లో 40 ఏళ్లపాటు అజాతశత్రువుగా నిలిచారని, సమాచార హక్కు చట్టం రావడంలో ఆయన కృషి ఎనలేనిదని గుర్తు చేసుకున్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ లో అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్/జనవరి 16/అక్షరం న్యూస్:

మండల కేంద్రంలో గురువారం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాలను వైభవంగా నిర్వహించారు బోనం ఎత్తుకొని పోతరాజు ఆటలతో గుమ్మడికాయ అగ్ని దీపారాధన మొక్కులతో బోనాలు ఘనంగా నిర్వహించారు మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల శివసత్తుల పూనకాల మధ్య పూరవీధుల గుండా ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని అనంతరం అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మరియు పలువురు నాయకులు పాల్గొని బోనాలు ఎత్తుకున్నారు ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో అంజనిపుత్ర ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి పలువురిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్,మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష ,మాజీ సర్పంచులు మాదాసి సతీష్,ఆడెపు రాజు, అంజనిపుత్ర ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, యువజన సంఘం మండల అధ్యక్షులు శివరామకృష్ణ, మత్స్య కార్మిక అధ్యక్షులు రానవేన శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, డైరెక్టర్లు ఎనగంటి రవి, రామచంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు రానవేన క్రాంతి, ఎనగంటి నవీన్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు ముదిరాజ్ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

# కుర్నవల్లిలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు..

- లోగిళ్లలో వెలిసిన రంగుల హరివిల్లు..
- భోగభాగ్యాల భోగిమంటలు..
- డూడు బసవన్నల దీవెనలు..
- భారీ స్థాయిలో ముగ్గుల పోటీలు..
- జనసంద్రంగా మారిన బొడ్రాయి సెంటర్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ:- చలిని తరిమికొట్టే బోగి మంటలు,ఆ మంటల్లో చిన్నారులు ఆవు పేడతో చేసిన బోగి పిడతలను



వేయడం,హరిదాసుల కీర్తనలు,డూడూ బసవన్నల దీవెనలు..ఇంటి ముందు అందమైన రంగవల్లులు,గొబ్బెమ్మలు.. వేకువజామునే జంగమదేవరల జేగంటలు,ఢమరుక నాదాలు.. అక్కడక్కడా పిట్టలదొరల బడాయి మాటలతో.. కుర్నవల్లి గ్రామం సంక్రాంతి పండుగకు సరికొత్త శోభతో విరాజిల్లింది. ముఖ్యంగా ప్రవాస భారతీయుడు సహకారంతో గ్రామంలోని యువత ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిర్వహించిన రంగుల హరివిల్లు కుర్నవల్లి వాకిళ్లను ఆవహించినట్టు...ఆ ఇంద్రధనస్సు నింగి నుంచి నేలకు దిగి ముంగిలి లో



ముగ్గినట్టు.. కుర్నవల్లి సంక్రాంతి వేడుకలతో సంబరం చేసుకుంది.ప్రవాస భారతీయుడు శీలం నరేందర్ రెడ్డి, స్వప్న దంపతుల సహకారంతో గ్రామంలోని బొడ్రాయి సెంటర్,వేంకటాచలపతి దేవస్థాన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది.చిన్న పెద్ద,ఆడబిడ్డలు,కొత్త కోడళ్ళు అనే తేడా లేకుండా ఊరుమ్మడి ఆడపడుచులు తమ సృజనాత్మకతకు పదును పెట్టి నింగిలో చుక్కలు నేలను తాకి,మెరుపు తీగలను మలుచుకొని ముగ్గినట్టు,ఆడపడుచుల చేతులలో ముగ్గులు ముద్దబంతి పువ్వులా మెరిసినాయి.సుమారు 120 పైగా అద్దుకున్న అందాలు సంప్రదాయానికి ప్రతీకలుగా నిలిచి,సమైక్యతా రాగాన్ని



వినిపించాయి.నిస్వార్థ భావాన్ని తడిమి లేపాయి.గ్రామీణ వాతావరణాన్ని,శ్రామిక సౌందర్య వాతావరణాన్ని పులుముకొని,పులకరించాయినింగిన తారజువ్వలై,నేలన తారలై అందాల హరివిల్లులై ముంగిలి ముద్దాడినవి.సంధ్య వేళలో జరిగిన ఈ వర్ణ వాదనలకు సరిజోడు తేల్చడానికి సాధ్యం కాని పోటీ పడింది.ఈ ముగ్గులపోటీని యావన్మంది తిలకించి ముగ్ధులయ్యారు.కాగా ఈ పోటీలో విజేతలను ఎంపిక చేసేందుకు ముగ్గురు న్యాయవాదులు,ఇద్దరు ఉపాధ్యాయులు తన కౌశలాన్ని ప్రదర్శించాల్సి వచ్చింది.ప్రతి ముగ్గుని విశ్లేషించి,ఆఖరుకు



పది ముగ్గులను ఎంపిక చేసి,వాటిలో ప్రథమ స్థానంలో ఉన్న ఐదు ముగ్గులను ప్రకటించారు.విజేతలకు న్యాయనిర్ణేతల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన వాటిలో హై కోర్టు న్యాయవాది అయితగాని జనార్దన్,జిల్లా కోర్టు న్యాయవాదులు కోటేరు స్పందన రెడ్డి,మౌనిక ప్రభుత్వ కళాశాల ఉపన్యాసకురాళ్ళు కాటినేని దుర్గ,ధారా ప్రమీల ఉన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక కైట్స్ పండుగ..

- చిన్నారులతో కలిసి కైట్స్ ఎగరవేసిన నాగ సీతారాములు..
- కైట్స్ ను జాగ్రత్తగా ఎగరవేయాలని వారికి పలు సూచనలు..
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 (అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు కొత్తగూడెం పట్టణం యువత , చిన్నారులతో కలిసి కైట్స్ ఎగరవేశారు . ఈ సందర్భంగా నాగ సీతారాములు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక కైట్స్ పండుగని ఆయన అంటూ , పూర్వకాలంలో రాజులు కైట్స్ ద్వారా సమాచారాన్ని పంపించేవారని ఆయన అంటూ , చిన్నారులు డాబాలు పైన , విద్యుత్ తీగలు , స్తంభాల దగ్గర కైట్స్ ఎగరవే వద్దని వారికి పలు సూచనలు చేస్తూ ,యువత ,చిన్నారులతో తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని వారితో కలసి సరదాగా కైట్స్ ఎగరవేశారు . పలువురు చిన్నారులు ఆయనతో సెల్ఫీలు దిగారు



# వాడవాడలా ఘనంగా ముళ్ళపాటి జన్మదిన వేడుకలు....

- ముఖ్య నాయకులు కార్యకర్తలుఅభిమానుల ఆధ్వర్యంలోవైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళుపాటిసీతారాములు జన్మదిన వేడుకలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి/ 15 వైరా (అక్షరం న్యూస్)

జిల్లా కాంగ్రెస్ పార్టీనాయకులు, వైరా మున్సిపాలిటీ మాజీవైస్ చైర్మన్ ముళ్ళుపాటి సీతారాములుజన్మదిన సందర్భంగా వైరా మున్సిపాలిటీలో వాడవాడలా ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,



కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు ఆయనకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ గా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నిస్వార్థ కాంగ్రెస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో అతను సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తున్నారు. వారు ఇలానే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా సేవలో ఎప్పుడు ముందుండాలని వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిరియాల శీను, పటాన్ హైమద్ ఖాన్, వెలిశెట్టి మోహన్, బాడిస రవికుమార్, ప్రశాంత్, బత్తుల రవితేజ, షేక్ మోయిన్ పాషా, గోపిశెట్టి నరసింహారావు, బానోత్ ఫణి కుమార్, హరీషు, కోరే పుల్లయ్య, షేక్ రహిమాన్, బట్టలకి ధనుష్, ప్రణయ్ తేజ, ప్రణయ నాయుడు, అమన్, పార్ధు, గుప్తా అక్కిశెట్టి నాగు, అక్కిశెట్టి పూరి, తోట రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా గోదా రంగనాధుల కళ్యాణం..





- వైభవంగా జరిగిన కళ్యాణ సంబరం..
- సాంప్రదాయ బద్ధంగా సాగిన కళ్యాణ క్రతువు..
- కళ్యాణం లో పాల్గొన్న
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ జనవరి 15 (అక్షరం న్యూస్) కొత్తగూడెం పట్టణంలో వికాస తరంగిణి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవముల సందర్భంగా శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం నేత్రపర్వంగా ఆలయ అర్చకుల మంత్రోచ్ఛారణ మధ్య కళ్యాణ తంతును సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు, డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ , పురప్రముఖులు డాక్టర్ నాగరాజు ,డాక్టర్ విజయకుమార్, తాటిపల్లి. శంకర్ బాబు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## అయ్యప్ప ఆభరణాలు ఊరేగింపును

# ప్రారంభించిన ఊరేగింపులో పాల్గొన్న ఎండ్రపూడి నితీష్..





- మేళ తాళాలతో ఊరేగింపు ..
- పురవీధుల్లో మార్మోగిన.. అయ్యప్ప నామస్మరణ...
- మేళ తాళాలతో, బాణాసంచా నడుమ సాగిన అయ్యప్ప శరణు ఘోష..
- యండ్రపూడి శివశంకర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో.. అయ్యప్ప స్వామి ఆభరణాలు ఊరేగింపు మహోత్సవం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా జనవరి 15 (అక్షరం న్యూస్)

మకర సంక్రాంతి పవిత్ర రోజున పురస్కరించుకొని.. అయ్యప్ప స్వామి భక్తులు యండ్రపుడి శివశంకర్, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆభరణాలు ఊరేగింపు మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. వైరాలోని యండ్రపూడి కృష్ణారావు (తాతయ్య గురుస్వామి) వారి నివాసం నుండి యండ్రపూడి శివ శంకర్ రమాదేవి దంపతులు యండ్రపూడి నితీష్ లు అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్ప స్వామి ఆభరణాలను తలపై పెట్టుకుని స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో పురవీధుల్లో మేళ్ల తాళాలు దప్పు వాయిద్యాలు టపాసుల కాంతులతో .. ఆభరణాల యాత్ర శోభ యమానంగా సాగింది.. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఒకరి తర్వాత ఒకరు ఆభరణాలను తలపై ఎత్తుకొని .. భక్తి పరవశంలో మునిగితేలారు... ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం గౌరవ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, నాయుడు వరుణ్ దంపతులు, కొప్పురావూరి సుమంత్ శబరి నాథ్, నూకల వాసు, రాయల నాగేశ్వరరావు( గురు స్వామి) కొణతాలపల్లి సుజిత్, సుగ్గల విజయ్, మాలే ఉదయ్ తేజ, సింగు బద్రి, వజినేపల్లి రవి, కొమిరిశెట్టి శ్రీధర్, నూకల ప్రసాద్, కొప్పురావూరి కృష్ణమూర్తి, కొల్లా రాంబాబు నంబూరు ప్రసాద్ బోనాల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో

# ఖమ్మంలో ట్రాఫిక్ ఆంక్షలు: ట్రాఫిక్ ఏసీపీ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16(అక్షరం న్యూస్)

ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఖమ్మంలో ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు అమలులో ఉంటాయని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. కావున వాహన ప్రయాణికులు ట్రాఫిక్ ఆంక్షలు/ మళ్లింపును దృష్టిలో పెట్టుకుని పోలీసులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించి తమ గమ్యస్థానానికి చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

అదేవిదంగా భారీ వాహనాలు, లారీలకు ఇబ్బందులు తలెత్తకుండా.. ట్రాఫిక్ సజావుగా వెళ్లే వరకు హెూల్డింగ్ పాయింట్లలో నిలుపుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ ఆంక్షలు నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతున్న దృశ్య నగర ప్రజలు, వాహనదారులు అవసరం ఉంటే తప్ప తమ వాహనాలను రోడ్లపైకి తీసుకురావద్దని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు

1 ఖమ్మం మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు..

రాజమండ్రి- దేవరపల్లి - జంగారెడ్డిగూడెం- అశ్వరావుపేట- సత్తుపల్లి- భద్రాచలం- కొత్తగూడెం -మణుగూరు మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనాలు (కార్లు, చిన్న వాహనాలు మాత్రమే) కల్లూరు మరియు వైరా సోమవరం గ్రామం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి కోదుమూరు వద్ద హైవే దిగి అల్లిపురం మీదుగా బోనకల్ రోడ్డు చేరుకొని ధంసలపురం బ్రిడ్జి దగ్గర నుండి మరల గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి హైదరాబాద్ వెళ్ళవలసి ఉంటుంది.

### 2 హైదరాబాద్ నుంచి భద్రాచలం / కొత్తగూడెం వైపు వెళ్లే వాహనాలు..

హైదరాబాద్ నుండి భద్రాచలం- కొత్తగూడెం సత్తుపల్లి - అశ్వరావుపేట- -రాజమండ్రి వెళ్ళు వాహనాలు పొన్నెకల్లు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే మీదుగా వెంకటగిరి క్రాస్ రోడ్ వద్ద హైవే దిగి (కార్లు,చిన్న వాహనాలు మాత్రమే) ప్రకాష్ నగర్, చర్చి కాంపౌండ్, ముస్తఫా నగర్, అల్లిపురం మీదుగా కోదుమూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బిడ్జి కింద నుండి వందనం మీదుగా కొత్త కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు చేరుకొని భద్రాచలం - రాజమండ్రి వైపు వెళ్ళవలసి ఉంటుంది.

### 3 సత్తుపల్లి / అశ్వరావుపేట నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు..

సత్తుపల్లి -అశ్వరావుపేట నుంచి వరంగల్ వైపునకు వెళ్లి వాహనాలు ఖమ్మం కలెక్టరేట్ దాటిన తర్వాత ఎస్ఆర్ గార్డెన్ నుంచి రఘునాథపాలెం ఆపిల్ సెంటర్ మీదుగా లింగాల చేరుకొని డోర్నకల్- మహబూబాద్ మీదుగా వరంగల్ వెళ్ళవలసి ఉంటుంది.

### 4 ఇల్లందు నుంచి ఖమ్మం పట్టణంలోకి వచ్చే వాహనాలు..

ఇల్లందు నుండి ఖమ్మం పట్టణంలోకి వచ్చే వాహనాలు రఘునాధపాలెం ఆపిల్ సెంటర్ నుండి ఎస్సార్ గార్డెన్ వచ్చి గోపాలపురం- గొల్లగూడెం మీదుగా లకారం చేరుకొని ఖమ్మం పట్టణంలోకి వెళ్లవలసి ఉంటుంది.

### 5 వరంగల్ నుంచి ఖమ్మం / సత్తుపల్లి / కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు..

వరంగల్ నుండి సత్తుపల్లి - రాజమండ్రి- కొత్తగూడెం మరియు ఖమ్మం పట్టణం లోకి వచ్చే (కార్లు, చిన్న వాహనాలు మాత్రమే) ఎదులాపురం ఎక్స్ రోడ్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్ మీదుగా నాయుడుపేట చేరుకొని అక్కడి నుండి గాంధీ చౌక్ మీదుగా చర్చి కాంపౌండ్ ముస్తఫానగర్- అల్లిపురం కోదుమూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బిడ్జి కింద నుండి వందనం మీదుగా కొత్త కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు కు వెళ్లవలసి ఉంటుంది.

# వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా 16 (అక్షరం న్యూస్)

వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ ని వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు .శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ ,నార్పనేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి ,వీరంశెట్టి సీతారాములు తేళ్లూరి వీరయ్య తదితరులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# రోడ్డుప్రమాదం సంభవిస్తే ‘గోల్డెన్ అవర్’ కీలకం

- ప్రతీఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి
- మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 15 అక్షరం న్యూస్:

రోడ్డుప్రమాదం జరిగినపుడు ‘గోల్డెన్ అవర్’ అనేది కీలకమైన సమయమని మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ అన్నారు. శుక్రవారం సెంటినరీ కాలనీ లోని వీటీసీ ట్రైనింగ్ సెంటర్ లో మండల స్థాయి ప్రభుత్వ అధికారులకు ఆరైవ్ ఆలైవ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ గోల్డెన్ అవర్ అనేది ప్రమాదం తర్వాత మొదటి గంట అని, ఇది చాలా కీలకమైన సమయం అని ఈ సమయంలో అవసరమైన వైద్య సహాయం అందించేందుకు తోడ్పడాలన్నారు.ద్విచక్రవాహనాలు నడిపేవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటుబెల్టు తప్పకుండా పెట్టుకోవాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం కారణంగా అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, సీట్‌బెల్ట్ వాడకపోవడం, అతివేగం, ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమన్, ఎస్సైలు తాడవేణి శ్రీనివాస్, పురుషోత్తం దివ్య , మండల పరిషత్ సూపర్డెంట్ ఉమేష్, అర్జి- 3 సెక్యూరిటీ అధికారి షబిరుద్దీన్, వీటిసి మేనేజర్ సుజిత్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు, జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

- గూడెం ఎత్తిపోతల ద్వారా యాసంగి పంటలకు సాగునీరు విడుదల
- జిల్లా కలెక్టర్‌తో కలిసి సాగునీటిని విడుదల చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే



మంచిర్యాల జిల్లా /దండేపల్లి /జనవరి 15 /అక్షరం న్యూస్ –

రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. గురువారం దండేపల్లి మండలం తానిమడుగు గ్రామ సమీపంలోని గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా యాసంగి పంట సాగు కోసం కడెం కాలువలోకి ఆయన సాగునీటిని విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, స్విచ్ ఆన్ చేసి నీటిని వదిలారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.. గత రెండేళ్ల క్రితం గోదావరికి వచ్చిన భారీ వరదల కారణంగా పంపులు నీటిలో మునిగిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్య తలెత్తకుండా, పంపులు మునగకుండా ఒక ప్రత్యేక బిల్డింగ్‌ను నిర్మించి, అందులోకి పంపులను షిఫ్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సాంకేతిక పనుల వల్లే నీటి విడుదల స్వల్పంగా ఆలస్యమైందని ఆయన వివరించారు. నేటి నుండి గూడెం లిఫ్ట్ ద్వారా సాగునీరు నిరంతరాయంగా అందుతుందని, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల్లోని ఆయకట్టు రైతులు సమన్వయంతో వ్యవహరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. పంట పక్వానికి వచ్చే వరకు అవసరమైన మేర నీటిని అందిస్తామని భరోసా ఇచ్చారు.గూడెం లిఫ్ట్ విషయంలో ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని, తాము రైతు పక్షపాతిగా ఉండి వారికి కావాల్సిన పనులు చేస్తామే తప్ప ప్రజలతో రాజకీయాలు చేయమని మండిపడ్డారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 18న పాలేరుకు సీఎం రేవంత్ రెడ్డి..



- రూ. 362 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం..
- చారిత్రక ఘట్టం.. మేడారంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ: మంత్రి పొంగులేటి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 (అక్షరం న్యూస్)
ఏదులాపురం మున్సిపాలిటీ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత ఉమ్మడి జిల్లాల పర్యటనలో భాగంగా ఈ నెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,



సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం రూ. 362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు.

### పాలేరు గడ్డపై అభివృద్ధి పండుగ..

మద్దులపల్లిలో జేఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపన, నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం చేయడంతో పాటు..



మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులను సీఎం ప్రారంభిస్తారు. అదేవిధంగా మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ను ప్రారంభిస్తారు. అలాగే కూసుమంచిలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొంటారని వివరించారు. ఇదే వేదికగా రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సన్నద్ధతపై ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తలతో సీఎం దిశానిర్దేశం చేయనున్నారని పొంగులేటి తెలిపారు.

### తొలిసారిగా హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ భేటీ..

రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా ఈ నెల 18న



మేడారంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం (క్యాబినెట్ మీటింగ్) నిర్వహించనున్నట్లు పొంగులేటి ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ భేటీ జరగడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. "గత ప్రభుత్వంలా ఎన్నికల వేళ బొమ్మలు చూపడం మా అలవాటు కాదు.. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేసే ప్రభుత్వమిది" అని స్పష్టం చేశారు.

### కుంభమేళాకు మించి మేడారం ఏర్పాట్లు..

సమ్మక్క-సారలమ్మ జాతరను కుంభమేళా కంటే అద్భుతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. మేడారంలో కాకతీయుల నాటి వైభవం ఉట్టిపడేలా నిర్మించిన రాతి కట్టడాలను 19వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. అలాగే గడువు ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.





## సిరిపురం కేజీ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 వైరా (అక్షరం న్యూస్)
వైరా మండలంలోని కేజీ సిరిపురం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భోగి పండుగను పురస్కరించుకొని సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి ఈ పోటీలలో పాల్గొన్నారు. మహిళలు ఆకర్షణీయంగా వేసిన ముగ్గులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై పుష్పాల రామారావు చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు విలువైన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ మాట్లాడుతూ ముగ్గుల పోటీలు నిర్వహించిన సిరిపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు నీ అభినందిస్తూ ముగ్గులు వేసిన మహిళలకు, గ్రామ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు వేసిన ముగ్గులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు. అందరూ కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వల్ల మానవ సంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మన దేశ నాగారికత సంస్కృతిని కాపాడుకోవచ్చని తెలిపారు.

## రాగినేడు హనుమాన్ ఆలయ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షుడిగా నాగపురి నరేష్ గౌడ్



పెద్దపల్లి రూరల్ జనవరి 16 అక్షరం న్యూస్
పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలోని పురాతన హనుమాన్ దేవాలయ అభివృద్ధికి నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ సర్పంచ్ సోమకుమార్ మరియు ఉపసర్పంచ్ గుమ్మడి సోనీబివిజయ్ సమక్షంలో హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో శ్రీ ఆంజనేయ స్వామి సేవా సమితి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన కార్యవర్గ వివరాలు. అధ్యక్షులు: నాగపురి నరేష్ గౌడ్ఉపాధ్యక్షులు: ఇల్లందుల అంజిబాబు గౌడ్, కార్యదర్శి: యాదగిరి సంతోష్, కోశాధికారి: మల్క అనిల్ ఈసందర్భంగా సర్పంచ్ సోమకుమార్ మాట్లాడుతూ. దశాబ్దాల చరిత్ర కలిగిన హనుమాన్ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపారు గ్రామస్తులందరినీ భాగస్వామ్యం చేస్తూ ఆలయ పూజారి గృహ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

## తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో-ఆపరేటివ్ సొసైటీ మహాసభలు విజయవంతం చేయండి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్యాల మొగిలి



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 16/అక్షరం న్యూస్:
తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్యాల మొగిలి అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో పాత్రికేయులతో, మొగిలి, జమ్మికుంట అధ్యక్షులు రామంచ రాజారాం మాట్లాడుతూ ఆదివారం రోజున పట్టణంలోని మినీ లెదర్ పార్క్ ప్రాంగణంలో మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు మినీ లెదర్ పార్క్ మాస్టర్స్, ట్రైనర్స్, అధిక సంఖ్యలో పాల్గొని మహాసభ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ మహాసభకు అతిధులుగా ప్రొఫెసర్ కాశీం, ఆరేపల్లి రాజేందర్, మొలుగు రాజు, పల్లెల వీరస్వామి, ఓం ప్రకాష్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం రమేష్, ఎం రాజేంద్రప్రసాద్, జి రమేష్, జి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపును హర్షిస్తూ జమ్మికుంట లో సంబరాలు



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 16/అక్షరం న్యూస్:
మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలలో మొత్తం 227 మున్సిపాలిటీలకు గాను 150 పైగా మున్సిపాలిటీలను బిజెపి పార్టీ కైవసం చేసుకుందని, బిజెపి పార్టీ అత్యధిక సంఖ్యలో మున్సిపాలిటీల గెలుపును హర్షిస్తూ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, స్వీట్ పంపిణీ చేశారు, ఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో ఏ ఎన్నిక జరిగిన ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని, శుక్రవారం రోజున మహారాష్ట్ర లో వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనం అని, 227 మున్సిపాలిటీల్లో దాదాపు 150 పైగా మున్సిపల్ చైర్మన్ లను గెలుచుకుందని, తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన పై ప్రజలు విరక్తి చెందారని, ఎన్నికల హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం లేదని, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ళు ఇవ్వకుండా, రైతులకు రైతు బంధు నిధులు ఇప్పటి వరకు వేయలేదని, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు రెండు మోసం చేశాయని, వీటికి బుద్ధి చెప్పడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు,తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ల అభివృద్ధిని చూసి, కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయని, అవినీతి రహిత పాలన బిజెపి పార్టీకి మాత్రమే సాధ్యం కాబట్టి జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజలు బిజెపి పార్టీని ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, రాజేష్ ఠాకుర్, బచ్చు శివన్న, పల్లెపు రవి, ఇటుకాల స్వరూప, నిరూపరాణి, బూరుగుపల్లి రాము, యాంసాని సమ్మయ్య, ఈశ్వర్, పత్తి జనార్ధన్ రెడ్డి, ఆకుల పోచయ్య, తిరుపతి, పొనగంటి రవి, గుర్రం పరుశురాం, గట్టు రాకేష్, ఆవాంచ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా నుంచి ఫీచర్డ్ ఆర్టిస్ట్ గా ఆహ్వానం

- దేశం నుంచి ఒకే ఒక్కడు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 15 అక్షరం న్యూస్:
ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ కు అమెరికా నుంచి ఫీచర్డ్ ఆర్టిస్ట్ గా ఆహ్వానం లభించింది. ప్రతి సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫ్లోరిడా నగరంలో ఫిబ్రవరి 21, 22 తేదిల్లో జరిగే లేక్ వర్త్ బీచ్ స్ట్రీట్ పెయింటింగ్ ఫెస్టివల్లో దేశం తరఫున కృష్ణ ఒక్కరే పాల్గొననున్నారు.
నిర్వాహకులు తనను ఫీచర్డ్ ఆర్టిస్ట్ గుర్తించి, ఆహ్వానించినందుకు, దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం వచ్చినందుకు కృష్ణ గర్వంగా ఉందనీ తెలిపారు. మన దేశంలో త్రీడి ఆర్ట్ ని నేర్పించే ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని కృష్ణ తెలిపారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంచీలు ఏర్పాటు



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 16/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలోని తహశీల్దార్, ఎంపీడీవో, కార్యాలయాలో ఆవరణంలో బెంచీలను, ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి సూచనల మేరకు కోఆర్డినేటర్ గుణసాగర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా గుణ సాగర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం అనేక కార్యక్రమాలను ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నల్ల వెంకటరెడ్డి, ఎంపీడీవో పద్మావతి, ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలి రామారావు, సలీం, భాస్కర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న అక్షరం దినపత్రిక

- 2026 అక్షరం దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన
- ఎస్సై దికొండా రమేష్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 16(అక్షరం న్యూస్)

నిత్యం వినూత్న కథనాలు, ప్రజాసమస్యలపై నిర్మాణాత్మక వార్తలతో అక్షరం దినపత్రిక ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుందని పోత్కపల్లి ఎస్ఐ ది కొండా రమేష్ పేర్కొఈ సందర్భంగా 2026 అక్షరం పత్రిక క్యాలెండర్ అక్షరం ప్రతినిధి సుదర్శన్ తో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని నిజాయితీగా ప్రతిబింబిస్తూ, ప్రజల గొంతుకగా అక్షరం దినపత్రిక నిలుస్తోందని ఆయన ప్రశంసించారు.. పత్రికలు కేవలం వార్తలు మాత్రమే కాకుండా ప్రజల్లో చైతన్యం నింపే సాధనాలుగా మారాలని, ఆ దిశగా అక్షరం దినపత్రిక సమర్థవంతంగా పని చేస్తోందని అన్నారు. ప్రజల సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వ పాలనకు -- ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న పత్రికగా అక్షరం గుర్తింపు పొందిందని తెలిపారు.అక్షరం దినపత్రిక రూపొందించిన 2026 క్యాలెండర్‌లో ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ సెలవులు, జాతీయ--రాష్ట్ర ప్రాధాన్యత గల దినోత్సవాలు, ముఖ్య తేదీలు సమగ్రంగా పొందుపరిచినట్లు తెలిపారు. ఈ క్యాలెండర్ ప్రజల దైనందిన జీవితంలో మార్గదర్శకంగా నిలుస్తుందని ఎస్సై అభిప్రాయపడ్డారు

## పోలింగ్ స్టేషన్స్ ఫైనల్ పబ్లికేషన్ పూర్తి మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 16/అక్షరం న్యూస్ :

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పోలింగ్ స్టేషన్ లను ఫైనల్ పబ్లికేషన్ చేసి జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించామని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఫైనల్ పబ్లికేషన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, సీనియర్ అస్సిస్తేంట్లు వాణి, భాస్కర్, వార్డ్ ఆఫీసర్స్ లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టెంట్ హౌస్ సామాను వితరణ



ఓదెల/పెద్దపల్లి జనవరి 16(అక్షరం న్యూస్)

వదల పురగిరి పెరిక సంఘానికి తన సొంత ఖర్చులు దాదాపు నాలుగు లక్షల పిలువగల టెంట్ హౌస్ మరియు చైర్స్ పెరిక సంఘానికి అందించిన గోపతి శ్రావణి మహేందర్ వీరు హైదరాబాదులో బొమ్మరిల్లు కన్స్ట్రక్షన్ నిర్వహిస్తున్నారని తను పొట్టి పెరిగిన గ్రామానికి తన సంఘానికి ఏదో ఒకటి చేయాలని తపనతో టెంట్ హౌస్ ను కుర్చీలు అందజేశారు ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ పెరిక సంఘానికి మా వంతు 4 లక్షల రూపాయల టెంట్ హౌస్ చైర్స్ అందించడం సంతోషంగా ఉందా అని డబ్బులు సంపాదించడం ముఖ్యం కాదని దాన్ని సవ్యంగా వినియోగించుకోవాలని సంఘానికి ఏదోరకంగా ఆర్థిక సాయం అందించాలని ఉద్దేశంతో ఈ సామాన్లు ఇవ్వడం జరిగిందని దీనికి చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా మహేందర్ కు తిరక సంఘం అధ్యక్షులు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు

# మంత్రి తుమ్మల మట్టా దయానంద్‌ను కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 /తల్లాడ (అక్షరం న్యూస్)

దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కి పుష్పగుచ్ఛం అందించి,మంత్రి కి సంక్రాంతి, కనుము శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఎంపీటీసీ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. నా సహాయ సహకారాలు తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగాదేవి పాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, పైడిపల్లి రవి, మర్సకట్ల బాబు, పోట్ర శరత్, రెడ్డిగూడెం సర్పంచ్ మోదుగు తిరుమల్ రావు, కోడూరి రాము, మీ రెడ్డి ముత్తారెడ్డి, అమూర్తయ్య, కోదూరు రాజేశ్వరరావు, సత్తిరెడ్డి,అన్నారుగూడెం మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ , యుగంధర్,కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నూతనకల్ గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





- ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన
- జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల నూతనకల్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆ గ్రామ సర్పంచ్ తేలపుట శ్రీదేవి, ఉప సర్పంచ్ తెనాలి సత్యం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి ఈ పోటీలలో పాల్గొన్నారు. మహిళలు ఆకర్షణీయంగా వేసిన ముగ్గులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరై చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు విలువైన 5 బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఅనిల్ ముగ్గుల పోటీలు నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ నీ అభినందిస్తూ ముగ్గులు వేసిన మహిళలకు, గ్రామ ప్రజలకు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు వేసిన ముగ్గులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు. అందరూ కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వల్ల మానవ సంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మన దేశ నాగారికత సంస్కృతిని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటిని కలిసిన ఐలూరి వెంకట కోటారెడ్డి, సర్పంచ్ శేషమ్మ,సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





వఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 తల్లాడ (అక్షరం న్యూస్)



తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ నూతనంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి వెంకట కోటారెడ్డి (బాబు రెడ్డి) తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డీ ని మర్యాదపూర్వకంగా కలసిన కుర్నవల్లి గ్రామ సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిలూరి వెంకటకోటరెడ్డి (బాబు రెడ్డి) కలిసి పుష్పగుచ అందించి, సంక్రాంతి కనుము పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి సర్పంచ్ శేషమ్మ ను ఆశీర్వదించారు. మంత్రి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషిచేసి ప్రజల మన్ననలను పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులుకుర్నవల్లి గ్రామ ప్రజలుపాల్గొన్నారు

# ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలంటే రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

## ఎస్సై దీకొండ రమేష్

ఓదెల/ పెద్దపల్లి జనవరి 16(అక్షరం న్యూస్)

ఏదైనా పనిమీద వాహనదారుడు ఇంటి నుంచి బయటికి వెళ్లి సురక్షితంగా ప్రాణంతో గమ్య స్థానానికి చేరుకోవడం లేదా తిరిగి ఇంటికి చేరుకోవాలి అనేది ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన అర్రువే ాఅలైవ్. కార్యక్రమంలోఓదెల తాసిల్దార్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులకు వివిధ ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న వారితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ది రాజ్ కుమార్ ఎంపీడీవో అనిల్ రెడ్డి ప్రధాన వైద్యాధికారి సాయ బిజీ ఖాన్ తో కలిసి అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై ది కొండ రమేష్ మాట్లాడుతూ అరివై. ఆలివ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడం అనేది ఎందుకోసం ప్రభుత్వం ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు ప్రభుత్వ ఉద్యోగి ప్రతి ఒక్కరు ఈ నియమాలు పాటించాలని తెలియజేశారు ఉద్యోగులకు రోడ్డు భద్రత తప్పనిసరి అని, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు. ద్విచక్ర



వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లు మరియు ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి అని సూచించారు. ఇవి చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్యలని అన్నారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సిగ్నల్స్ పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ నియమాలు ప్రభుత్వ అధికారులు పాటించి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో తహసిల్దార్. ది రాజ్ కుమార్ ఎంపీడీవో అనిల్ రెడ్డి ప్రధాన వైద్యాధికారి సాయ బేజికాన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతం తో పాటు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రభుత్వ వైద్య సిబ్బంది తోపాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారిపై రోడ్డు ప్రమాదం





- వాటర్ ట్యాంకర్ లారీని ఢీకొన్న కారు...
- ముగ్గురికి తీవ్ర గాయాలు.
- ఆరుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పాత పినపాక వైరా మండలం సోమవరం గ్రామాల సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారిపై జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు ఆరుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి .. జంగారెడ్డిగూడెం వైపు హైదరాబాద్ కు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న వాటర్ ట్యాంకర్ లారీని అతివేగంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి దాని వెనకనే వస్తున్న మరో మూడు కార్లు అతివేగంగా ఢీకొనటంతో కారులో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి సోమవరం గ్రామ సమీపంలో మరో రెండు కార్లు ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి సంఘటన స్థలానికి చేరుకున్న తల్లాడ వైరా ఎస్సైలు రామారావు, వెంకటకృష్ణ, వెంకటేష్, స్థానిక పోలీసులు మూడు అంబులెన్స్ ల్లో గాయపడ్డ వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి పూర్తయి ప్రారంభం కాకమునుపే రెండు రోడ్డు ప్రమాదాలు జరగటం వాహనదారులను ఆందోళన గురిచేసింది పొగ మంచు కారణంగానే ప్రమాదం జరిగిందని వాహనదారులు తెలిపారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.





# ఏదులాపురం మున్సిపాలిటీనీ రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం



- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిఅర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..
- ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి పలు సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ, పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 (అక్షరం న్యూస్)

ఏదులాపురం మున్సిపాలిటీనీ రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి 22వ వార్డు టిఎన్జీఓస్ కాలనీలో 80 లక్షల 17 వేల రూపాయలతో, 23వ వార్డు రాఘవేంద్ర నగర్ లో 28 లక్షల 20 వేల రూపాయలతో, ఇందిరమ్మ కాలనీ లో 22 లక్షల 60 వేల రూపాయలతో, 1వ వార్డులో 23 లక్షల 90 వేల రూపాయలతో, 7వ వార్డు గుర్రాలపాడులో 63 లక్షల 60 వేల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, 23 వార్డు ఇందిరమ్మ కాలనీలో 52 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాత పెద్ద తండా గ్రామ పంచాయతీ నేడు ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటయిందని, ప్రజా ప్రభుత్వం దాదాపు 15 కోట్ల 77 లక్షల రూపాయలు ఖర్చు చేసి పలు మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ చాలా వెనుకబడి ఉందని, ఇక్కడ మరిన్ని అభివృద్ధి పనులు అవసరమని, ఏదులాపురం మున్సిపాలిటీనీ రాష్ట్రంలో ఒక రోల్ మోడల్ మునిసిపాలిటిగా తీర్చిదిద్దుతానని అన్నారు. పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెర వేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు.గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన



రాలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకతీతంగా అందిస్తామని అన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆశీర్వదించాలని మంత్రి కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ లో అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్/జనవరి 16/అక్షరం న్యూస్

:మండల కేంద్రంలో గురువారం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాలను వైభవంగా నిర్వహించారు బోనం ఎత్తుకొని పోతరాజు ఆటలతో గుమ్మడికాయ అగ్ని దీపారాధన మొక్కులతో బోనాలు ఘనంగా నిర్వహించారు మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల శివసత్తుల పూనకాల మధ్య పూరవీధుల గుండా ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని అనంతరం అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మరియు పలువురు నాయకులు పాల్గొని బోనాలు ఎత్తుకున్నారు ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో అంజనిపుత్ర ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి పలువురిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్,మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష ,మాజీ సర్పంచులు మాదాసి సతీష్,ఆడెపు రాజు, అంజనిపుత్ర ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, యువజన సంఘం మండల అధ్యక్షులు శివరామకృష్ణ, మత్స్య కార్మిక అధ్యక్షులు రానవేన శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, డైరెక్టర్లు ఎనగంటి రవి, రామచంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు రానవేన క్రాంతి, ఎనగంటి నవీన్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు ముదిరాజ్ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

# సమ్మక్క జాతర వేలంపాట 6,84,000



ఓదెల/ పెద్దపల్లి జనవరి 16(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామ గుట్టల్లో వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర వేలంపాట శుక్రవారం. గ్రామంలో ఉత్సాహంగా నిర్వహించారు ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ప్రక్రియలు భక్తులు పోటు పోవడంతో ఆలయానికి ఆరు లక్షల 84 వేల రూపాయలు ఆదాయం సమకూరింది. జాతరలో కొబ్బరికాయలు బెల్లం అమ్మేందుకు 1,81 .000 పెట్టి వేలంపాట దక్కించుకున్న తోట తిరుపతి. అదేవిధంగా కోళ్లు అమ్మేందుకు 2.22.000 రెండు లక్షల ఇరవై రెండు వేల పాటతో సొంతం చేసుకున్న సాతుర్రి రాజేశం. బోలు పేలాలు అమ్మేందుకు 3.000 సొంతం చేసుకున్న మార్కండేయ మటన్ అమ్మేందుకు 4 .000 తో సొంతం చేసుకున్న కారంగుల శ్రీనివాస్. ఇక జాతరలో అతిపెద్ద టెండర్ మందు 2.76.00 తో టెండర్ తగ్గించుకున్న ప్రదీప్ మొత్తం 6,86వేల టెండర్ తో వేలంపాట ఉత్సాహంగా మూసింది

# ఘనంగా కనుమ వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి జనవరి 16(అక్షరం న్యూస్)

ఓదెల మండలం హరిపురం గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి కనుమ పండుగ సందర్భంగా పశువులకు పూలమాల వేసి పూజించారు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ఏడాది పొడవునా రైతన్నలకు వ్యవసాయంలో తోడుగా సాయం అందించిన పశువులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వాటిని పూజించే గొప్ప సాంప్రదాయ వేడుక కనుమ అని రైతన్నలు, పశుపక్ష్యాదులు సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడిపంటలతో జీవించాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలో అమ్ముల బిక్షపతి , మద్దెల గట్టు యాదవ్ , అయిలి స్వామి ,బండి ప్రభాకర్ , ఐలయ్య , ఈద శంకర్ , గంట లక్ష్మయ్య ,గుండేటి సారయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీలో అనిల్ కపూర్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, పాన్ ఇండియా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'డ్రాగన్' ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు పెంచుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ భాగమవుతు న్నారనే వార్తలు మరింత హీట్ పెంచుతున్నాయి. ఇప్పటికే 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్ తండ్రిగా అనిల్ కపూర్ చేసిన పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు

## 39 1 ఎల్ కాలువపై గుంతను పూడ్చిన సర్పంచ్ పిట్టల రవికుమార్



ఓదెల/పెద్దపల్లి జనవరి 16(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె సమీపంలో . డి 86 మెయిన్ కెనాల్ సమీపంలో 39 1 ఎల్ ఫీల్డ్ ఛానల్ తుముకు పెద్ద గుంత పడడంతో పై విషయాన్ని గమనించిన ఎస్సారెస్పీ అధికారులు పిట్టల ఎల్లయ్య పల్లె సర్పంచి పిట్టల రవికుమార్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి జెసిబి తో గుంతను పూడ్చి మరమ్మతు చేయించారు ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఏఈ శివరాజ్ మరియు లస్కర్లు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**



కరీంనగర్/ఇల్లందకుంట/జనవరి 16/అక్షరం న్యూస్:

సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల తహసిల్దార్ కి... వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము, మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక 24 కోడులుగా ఉన్న లేబర్ కోడ్ లను నాలుగు లేబర్ కోడ్ లను విభజించి కార్మికులను శ్రమదోపిడి చేస్తూ నారని అన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించాలని, కేంద్ర నూతన విత్తన బిల్లును ఉపసంహరించాలని, విబి-జి రామ్‌జి పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.విత్తన బిల్లు , విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని, అలాగే ఎమ్ఎస్పి సి 2o50 శ్శాతం, సమగ్ర రుణమాఫీ, 4 కార్మిక కోడ్‌లు వి బి జి రాంజీ చట్టంతో కేంద్ర ప్రభుత్వం మరోసారి గాంధీజీని హత్య చేయడమే అని అన్నారు. వెంటనే వీబి-గ్రామ్ చట్టం రద్దు చేయాలని. వ్యవసాయం చేసే 50 సంవత్సరాల పైబడిన రైతులకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యాసంగి సీజన్ రైతు భరోసా నిధులను 7500/- చొప్పున విడుదల చేయాలని. వ్యవసాయానికి అనుసంధానంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు జవాజి అనిల్, మైస ఎల్లయ్య, కొత్తూరి మల్లయ్య, కట్ట కుమార్ పాల్గొన్నారు.

## వేంపేట్ గ్రామానికి వచ్చిన మెడికల్ ఆఫీసర్ డా.శివాని కి సన్మానం



జగిత్యాల జిల్లా/ మెట్ పల్లి/జనవరి 16/ అక్షరం న్యూస్:

మండలంలోని వేంపేట్ గ్రామానికి విధుల్లో భాగంగా వచ్చిన మెడికల్ ఆఫీసర్ డా.తాటిపర్తి శివాని ని గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో గ్రామాన్ని సందర్శించిన డాక్టర్ శివానిని సర్పంచ్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో డా.నాగార్జున, ఏఎన్ఎం సువర్ణ, ఆశా వర్కర్లు దీప, లక్ష్మి, వార్డు మెంబర్ చంద్రచారి దశకంఠ రాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వైద్య సిబ్బంది సేవలు అందించాలని ఈ సందర్భంగా సర్పంచ్ కోరారు.

## కలసి వచ్చిన సంక్రాంతి సెంటిమెంట్

అనిల్ రావిపూడి, శర్వానంద్‌లకు పండగే పండగ

సంక్రాంతికి హిట్ కొట్టడం వేరు....అలాంటిది ఆ పండగకు వచ్చిన ప్రతిసారి విజయం అందుకున్నారు హీరో శర్వానంద్, డైరెక్టర్ అనిల్ రావిపూడి. పొంగల్ రిలీజ్.. అనిల్‌కు సెంటిమెంట్‌గా మారింది. వీలుంటే ప్రతి ఏడాదీ పండగకు వస్తాననంటుంటారు. సంక్రాంతికి వచ్చిన సినిమాలే కాదు అనిల్ తెరకెక్కించిన ఇతర సినిమాలన్నీ హిట్ అయిన సంగతి తెలిసిందే.సంక్రాంతికి తమ సినిమాలను రిలీజ్ చేయాలని ఎంతోమంది మేకర్స్ ప్లాన్ చేసుకుంటూ ఉంటారు. కానీ, అది కొన్నిసార్లు వర్కౌట్ కాదు. దీంతో, కొన్ని సినిమాలు అకస్మాత్తుగా విడుదలవుతుంటాయి. సాధారణ రోజుల్లో పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ అవుతున్నాయంటే.. చిన్న చిత్రాల మేకర్స్ వాటిని విడుదల చేసేందుకు సాహసించరు. పెద్ద పండగకు తప్పని సరిగా ప్రేక్షకులు ఆశీర్వదిస్తారన్న నమ్మకంతో రిలీజ్ చేస్తుంటారు. అలా ఈ ఏడాది విడుదలైన ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి సినిమా, రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో పాటు శర్వా మూవీ, నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' సందడి చేస్తున్నాయి.సంక్రాంతి సందర్భంగా 'ఎక్స్‌ప్రెస్ రాజా'తో 2016లో శర్వా తొలి విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు.

## మున్సిపల్ కార్యాలయ నోటీసు బోర్డులో తుది పోలింగ్ స్టేషన్లు, ఫోటో ఓటర్ల జాబితా విడుదల.



జగిత్యాల జిల్లా/మెట్‌పల్లి/ జనవరి 16/ అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 16వ తేదీన మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులకు సంబంధించిన తుది పోలింగ్ స్టేషన్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్‌ల వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయ నోటీసు బోర్డులో అధికారికంగా ప్రచురించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ వివరాలు మరియు ఓటర్ల జాబితాలో తమ పేరు ఉన్నదీ లేదో పరిశీలించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కే. నాగేశ్వరరావు, మేనేజర్ వెంకటలక్ష్మి, టిపిఓ రాజేంద్ర ప్రసాద్, టీపీఎస్ అశోక్, ఆర్ఓ మీర్జా అజ్మతుల్ల బెగ్, శానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, జేఏఓ కె. రమేష్‌తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చలో కరీంనగర్ నిరసనను విజయవంతం చేయాలి

**టీఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కంటాల రవీందర్**



జగిత్యాల జిల్లా/ మెట్ పల్లి/ జనవరి 16/ అక్షరం న్యూస్ :

ఈనెల 20వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ ఆర్ఎం కార్యాలయం ఎదుట నిర్వహించనున్న చలో కరీంనగర్ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కంటాల రవీందర్ పిలుపునిచ్చారు.ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కార లక్ష్యంగా చేపట్టిన ఈ నిరసనకు జిల్లా వ్యాప్తంగా విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2017లో విశ్రాంతి పొందిన ఉద్యోగులకు పెండింగ్ ఏరియర్స్ చెల్లించాలి, అలాగే 2021--2025 పేస్కేలు అమలు చేసి తగిన ఏరియర్స్ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.అదేవిధంగా, మెడికల్ స్కీమ్‌లో సభ్యత్వం లేని విశ్రాంత ఉద్యోగులకు సభ్యత్వం కల్పించడంతో పాటు, సూపర్ లగ్జరీ బస్సుల్లో విశ్రాంత ఉద్యోగులకు భార్యాభర్తలతో సహా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.కరీంనగర్ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జోనల్ అధ్యక్షుడు తోగిటి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్తూరి సుధాకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పొట్లపల్లి సురేందర్ రావు, జిల్లా కార్యదర్శి కస్తూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ముదుగంటి సంతోష్ రెడ్డి, జగిత్యాల డిపో అధ్యక్షుడు కటారి హరి ప్రకాశ్ రావు, కార్యదర్శి జక్కని రాజేశం, కోశాధికారి ఎం.ఎల్. రెడ్డితో పాటు పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ లేబర్ సభ్యుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



జగిత్యాల జిల్లా/మెట్ పల్లి/ జనవరి 16/ అక్షరం న్యూస్:

మెట్‌పల్లి పట్టణంలోని సెంట్రింగ్ లేబర్ సంఘం ఆధ్వర్యంలో ఇంద్రానగర్ కాలనీకి చెందిన సెంట్రింగ్ లేబర్ సభ్యుడు జువ్వాజి ప్రభాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. సెంట్రింగ్ పనులు చేస్తూ గత డిసెంబర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రభాకర్ బుధవారం మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో సెంట్రింగ్ లేబర్ సంఘం తరఫున ఆయన భార్య మంజులకు రూ.15,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు గద్దెల బాలరాజు మాట్లాడుతూ, సెంట్రింగ్ లేబర్ సంఘానికి చెందిన సభ్యులకు ఇలాంటి బాధాకర పరిస్థితులు ఎదురైనప్పుడు సంఘం తరఫున సాధ్యమైనంత ఆర్థిక సహకారం అందజేస్తామని తెలిపారు. ఇది బాధిత కుటుంబానికి కొంతమేర ఉపశమనంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు గద్దెల బాలరాజు, గౌరవాధ్యక్షుడు సోమిడీ రాజకుమార్, మద్దెల నితిన్, సోమిడీ దిలీప్, సోమిడీ ప్రసాద్, సోమిడీ రాజశేఖర్, పొట్ట ప్రసాద్, పొట్ట రాజేందర్, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఎం.పీ. ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగని దురంధరన్ దూకుడు

**15న ఒక్కరోజే మూడుకోట్ల వసూళ్లు**

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ బాక్సాఫీస్ వద్ద తన జోరు ఇంకా తగ్గించలేదు. విడుదలై ఆరు వారాలు పూర్తయినా, ఈ సినిమా కలెక్షన్ల పరంగా రోజుకో కొత్త రికార్డును నమోదు చేస్తూ ఇండియన్ సినీ పరిశ్రమలో అరుదైన ఘనతలు సాధిస్తోంది. ముఖ్యంగా విడుదలైన 42వ రోజున కూడా భారీ వసూళ్లు రాబట్టి సినీ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇండియన్ సినిమాల చరిత్రలో 42వ రోజున అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ధురంధర్ నిలవడం విశేషం. జనవరి 15న

మాత్రమే ఈ చిత్రం సుమారు రూ.3 కోట్ల నికర వసూళ్లు సాధించింది. ఇంతకు ముందు ఈ రికార్డు ఛావా (రూ.1.35 కోట్లు) పేరిట ఉండగా, దాన్ని భారీ తేడాతో ధురంధర్ బ్రేక్ చేసింది. ఈ సినిమా థియేటర్లలోకి వచ్చిన మొదటి రోజు నుంచే బలమైన పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. రూ.28 కోట్ల ఓపెనింగ్‌తో మొదలైన ఈ చిత్రం, తొలి మూడు రోజుల్లోనే వంద కోట్ల మార్క్‌ను దాటేసింది. మొదటి వారాంతం ముగిసే సరికి దాదాపు రూ.103 కోట్ల వసూళ్లు నమోదు చేసి ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తొలి వారం మొత్తం కలెక్షన్లు రూ.207 కోట్లకు పైగా ఉండటం ఈ సినిమాకు ఉన్న క్రేజ్‌ను స్పష్టంగా చూపించింది. రెండో వారం వచ్చాక కూడా గ్రాఫ్ పడిపోకుండా మరింత బలంగా నిలిచింది. ముఖ్యంగా వీకెండ్లలో ప్రేక్షకుల తాకిడి పెరగడంతో 9వ, 10వ రోజుల్లో రికార్డు స్థాయి వసూళ్లు నమోదయ్యాయి. రెండో వారం ముగిసే సరికి మరో రూ.250 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయి. ఆ తర్వాత మూడో, నాలుగో వారాల్లోనూ సినిమా స్థిరమైన రన్ కొనసాగిస్తూ వరుసగా రూ.172 కోట్లు, రూ.106 కోట్లకు పైగా వసూలు చేసింది. ఐదో వారం, ఆరవ వారాల్లో కొత్త సినిమాల పోటీ ఉన్నప్పటికీ ధురంధర్ తన స్క్రీన్లను నిలబెట్టుకుని మంచి వసూళ్లు రాబట్టింది. 39వ రోజు నుంచి 42వ రోజు వరకూ రోజుకు రూ.2 నుంచి 3 కోట్ల మధ్య కలెక్షన్లు రావడం ఈ సినిమాకు లభించిన అరుదైన ఘనతగా చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు దేశీయంగా ఈ చిత్రం దాదాపు రూ.817 కోట్ల నికర వసూళ్లు నమోదు చేయగా, భారతదేశ గ్రాస్ కలెక్షన్లు రూ.976 కోట్లకు చేరుకున్నాయి. అదే సమయంలో ఓవర్సీస్ మార్కెట్లలో కూడా రూ.293 కోట్ల వరకు వసూలు చేసి, మొత్తం ప్రపంచవ్యాప్తంగా రూ.1,270 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించింది.

# పల్లెల్లో లిక్కర్ మాఫియా

- **విగత జీవులవుతున్న ప్రజలు**
- **మత్తులోనే మునిగిన అధికారులూ?**
- **అరికట్టాల్సిన వారే మామూలు మత్తులో!**



జగిత్యాల జిల్లా/ జనవరి16/ అక్షరం న్యూస్:

గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం మాఫియా రోజురోజుకూ పాతుకుపోతూ ప్రజల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తోంది. పల్లెల్లో కష్టపడి జీవించాల్సిన కుటుంబాలు, మద్యం మత్తులో చిక్కుకుని విగత జీవుల్లా మారిపోతున్న పరిస్థితి నెలకొంది. చిన్న పిల్లల భవిష్యత్తు చీకటిలో మునుగుతోంది, మహిళల జీవితాలు నరకప్రాయంగా మారుతున్నాయి.

ప్రభుత్వ నిషేధాలు, చట్టాలు ఉన్నప్పటికీ గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. తెల్లవారితే చాలు బెల్ట్ షాపులు తెరుచుకుని యువతను, కూలీలను మత్తులోకి నెట్టేస్తున్నాయి. దీనివల్ల కుటుంబ కలహాలు, ఆర్థిక సంక్షోభాలు, ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. కొన్నిచోట్ల అక్రమ మద్యం సేవించి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటుచేసుకున్నా అధికార యంత్రాంగం స్పందన మాత్రం నామమాత్రంగానే ఉంది.అక్రమ మద్యం అరికట్టాల్సిన అధికారులు, పోలీస్ యంత్రాంగం మౌనంగా ఉండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. మాఫియా చేతిలో అధికారులు కూడా 'మామూలు మత్తు'లోనే ఉన్నారా అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి. దాడులు, తనిఖీలు పేరుకే జరుగుతున్నాయే తప్ప, మూలాల వరకు వెళ్లి చర్యలు తీసుకోవడం కనిపించడం లేదు.గ్రామాల్లో మద్యం మాఫియా పెరుగుదలతో నేరాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఒకప్పుడు ప్రశాంతంగా ఉన్న పల్లెలు ఇప్పుడు మత్తు కేంద్రాలుగా మారిపోతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే గ్రామీణ సమాజం పూర్తిగా నాశనం అవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు కఠినంగా స్పందించి అక్రమ మద్యం మాఫియాపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు. పల్లెలను మత్తు నుంచి విముక్తం చేయకపోతే, భవిష్యత్ తరాలకు మిగిలేది శూన్యమేనని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 70 ఏళ్ల వయసులో ఇంత ఎనర్జీ ఎక్కడిది..

ఓ అభిమాని చిలిపి ..కొంటె ప్రశ్నలతో లేఖ




మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతి సందర్భంగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మెగా అభిమానులను కూడా ఈ సినిమా విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా చాలా కాలం తర్వాత చిరంజీవి క్లాసిక్ స్టైల్, వింటేజ్ ఛార్మ్‌తో కనిపించడం అభిమానులకు పెద్ద పండుగగా మారింది. ఈ సినిమా విజయోత్సాహం మధ్య ఒక అభిమాని చేసిన ఎమోషనల్ ఎక్స్‌ప్రెషన్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మెగాస్టార్ సినిమాలతో తన బాల్యం, యవనాన్ని గుర్తు చేసుకుంటూ ఓ వీరాభిమాని చిరంజీవికి ఓ లేఖ రాశాడు. ఆ లేఖలో చిరంజీవి సినిమాలు తన జీవితానికి ఇచ్చిన ప్రేరణ, కుటుంబంతో కలిసి థియేటర్ల లో చూసిన అనుభవాలు, అభిమానిగా ఎదిగిన ప్రయాణాన్ని భావోద్వేగంగా వివరించాడు.

## ఓయ్ ప్రసాదు ఇదుగో నిన్నే..

'నిన్నేనయ్యా ప్రసాదూ. అసలు నువ్వేం చేస్తున్నావో నీకైనా అర్థమవుతుందా? ఏడు పదుల వయసులో జనాలు ఎంఆర్ఐ స్కాన్లు, ఎక్స్ రేలు, రక్త పరీక్షలు, డయాలసిస్ అంటూ డాక్టర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న కాలంలో హుక్కు స్టెప్పు హుక్కు స్టెప్పు అంటూ డ్యాన్సులు వేసి ఎవరిని రెచ్చగొడదామని నీ ప్లాన్. అసలు నాకొకటి అర్థం కాక అడుగుతాను. చిన్నప్పుడు యముడికి మొగుడు పాటను బ్లాక్ అండ్ వైట్ టీవీలో గుడ్లప్పగించి చూస్తుంటే మా నాన్న భుజం మీద చరిచి చెప్పేవాడు ఒంట్లో స్ప్రింగులు ఉన్నోడే
చిరంజీవి అని'. అప్పుడర్థమయ్యేది కాదు. చెడ్డీలకు బటన్లు ఊడిపోతే పిన్లు పెట్టుకుని స్కూలుకు పరిగెత్తే మధ్య తరగతి జీవితాల్లో బ్లాక్ టికెట్లు కొనే వైరస్ తెచ్చింది నీ గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు సినిమాలే. క్లాసులో బెంచీల మీద నీ డైలాగులు అప్పజెబుతూ టీచర్ కు దొరికిపోతే వీపు మీద కర్ర దెబ్బలు ఎందుకు నొప్పనిపించలేదో తెలుసా? బోలో బోలో బోలో రాణి క్యా చాహియే అంటూ నువ్వు ఖాకీ కోటుని ఎగరేసి, తిరగేసి డాన్సు చేయడం గుర్తుకు వస్తే మాస్టారి బెత్తం దెబ్బ ఒక లెక్కా' 'సరే చిన్నప్పటి ముచ్చట్లు ఇప్పుడెందుకులే ప్రసాదు విషయానికి వద్దాం. ముందు ఒక మాట చెప్తా గుర్తు పెట్టుకో. నీ మనవళ్లు మనవరాళ్లతో ఆడుకుంటున్న వీడియోలు ఆడియోలు మాకు చూపెట్టకు. వాళ్ళు నిన్ను తాత అంటే ఒప్పుకునే పరిస్థితిలో మేం లేం. ఎందుకంటే నువ్వు మాకెప్పటికీ కాళీవి, ఆటో జానీవి, రాజువి, ఇప్పుడీ ప్రసాదువి. అంతే నో డిబేట్. శశిరేఖతో ప్రేమలో పడే సీన్లలో నీలో ఆ పెళ్లి కాని కళని మొహంలోకి ఎలా తీసుకొచ్చావో ఎంత రాకెట్ సైన్స్ చదివినవాడైనా చెప్పలేడు. నా పందెం పది వేలు. అమాయకత్వం, తింగరితనం కలగలసి నీ టైమింగ్ లో ప్రేక్షకులు మునకలు వేస్తుంటే ఒక ఇంటెలిజెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇంత సిల్లీగా ఉంటాడానే లాజిక్ మాకెందుకు గుర్తుకు వస్తుంది చెప్పు. గ్రేసుకే బాసులా ఒళ్ళు వయ్యారంగా తిప్పుతూ పక్కన నయనతార ఉన్న సంగతే మర్చిపోయేలా చేస్తే ఇద్దరి మధ్యా వయసు వ్యత్యాసాన్ని ఎలా గుర్తిస్తాం. అంత చిన్న పిల్లలు ఈ పెద్దాయన ప్రసాద్ కొడుకు కూతురాని నా కొడుక్కు అనిపించలేదంటే దాన్ని స్క్రీన్ ప్రెజెన్స్ అనాలా లేక మాస్ భాషలో దొంగ సచ్చినోడు అనాలా నాకైతే అర్థం కాలేదు' అంటూ లేఖను కొనసాగించాడు.

## పూరి-సేతుపతి మూవీ టైటిల్ స్లమ్ డాగ్




విజయ్ సేతుపతి -పూరి జగన్నాథ్ కాంబోలో రానున్న సినిమా టైటిల్ ఖరారయ్యింది. ఇప్పటివరకూ 'పూరి సేతుపతి'గా ప్రచారంలో ఉన్న ఈ సినిమా టైటిల్‌ను తాజాగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'స్లమ్ డాగ్' అనే పేరు ఖరారు చేశారు. '33 టెంపుల్ రోడ్' అనేది ఉపశీర్షిక. టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి ఆసక్తికర లుక్‌లో కనిపించారు. చేతిలో కత్తి పట్టుకొని కళ్లజోడుతో పవర్‌ఫుల్‌గా ఉన్నారు. ఈ పోస్టర్‌ను పంచుకున్న టీమ్ ఆసక్తికర క్యాప్షన్‌ను షేర్ చేసింది. 'మురికివాడల నుంచి ఎవరూ తట్టుకోలేని తుపాను వస్తుంది.. అది చాలా భయంకరంగా ఉంటుంది' అనే క్యాప్షన్ ఇందులో విజయ్ పాత్ర తీరును తెలిపేలా ఉంది. ఎన్నో రోజులుగా ఈ సినిమాకు రకరకాల టైటిల్స్ వినిపించాయి. ఇప్పుడు వాటికి చెక్ పెడుతూ 'స్లమ్ డాగ్'ను అధికారికంగా ప్రకటించారు. గతేడాది జులై మొదటివారంలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభించి ఐదు నెలల్లోనే కంప్లీట్ చేసేశారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. సంయుక్త కథానాయికగా నటించారు. టబు (ఃజీశిబీ), విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా ఓ వినూత్న కథాంశంతో ఈ చిత్రం ముస్తాబైంది. విజయ్ సేతుపతి ఇందులో మునుపెన్నడూ చేయని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు



రాజన్న సిరిసిల్ల, వేములవాడ, జనవరి -- 16 (అక్షరం న్యూస్):

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను రూ. కోటితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి భక్తుల విశ్వాసాలు, నమ్మకాలకు అనుగుణంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణకు రెండు బడ్జెట్ లలో కలిపి రూ. 150 కోట్ల నిధులు మంజూరు చేశారని, సీఎం, ఇతర మంత్రులు హాజరై ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వివిధ శాఖల నుంచి నిధులు తీసుకువచ్చి వసతులు కల్పిస్తున్నారని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మన్ కుమార్ చేసిన కృషి, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, ఆసక్తితో రాజన్న ఆలయ విస్తరణకు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదల దేవుడిగా పేరుగాంచిన రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులకు రూ. 200 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసారని వెల్లడించారు. వందల ఏండ్లపాటు చరిత్రలో నిలిచేలా..చరిత్ర తెలిసేలా నిర్మాణాలు పూర్తి అవుతున్నాయని వివరించారు. మేడారం జాతరకు ముందు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని గుర్తు చేసారు. మేడారం జాతరకు ఇక్కడి భక్తులు రావాలని కోరారు. ఇటు రాజన్న ఆలయ విస్తరణ పనులు, మేడారం గద్దెల పునర్నిర్మాణ పనులు జరుగుతుండడంతో సీఎం రేవంత్ రెడ్డి సంతోషంగా ఉన్నారని వివరించారు. రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి అయిన తరువాత వస్తానని తెలిపారు. జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మిస్తున్నామని, మండలాల్లో సైతం భవనాలు నిర్మించుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. 60 ఏండ్ల వయసు వారు కూడా మహిళా సంఘాలలో చేరవచ్చని వివరించారు. అర్హులైన మహిలందరూ మహిళా సంఘాల్లో చేరాలని, వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ యూనిట్లు, స్వయం ఉపాధి యూనిట్ లు, స్కూల్ యూని ఫారం కుటించే బాధ్యత కూడా అప్పగించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ఆర్డర్ లు సిరిసిల్లకే కేటాయించామని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు మిగతా చీరలు త్వరగా ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో పంపిణి చేయాల్సి ఉందని తెలిపారు. మహిళా సంఘాల్లోని సభ్యులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటే రుణ సహాయం కూడా అందిస్తున్నామని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటి ఈశ్వరులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఒకే సంస్కృతి ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి అందరం కలిసి సిఎంను కలుస్తామని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రెండు లక్షల రుణ మాఫీ ఇలా ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసున్నదని తెలిపారు. విప్ అడిగిన పనులకు మంత్రి సానుకూలగా స్పందించారు.

## -వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం

వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మల్లారం జంక్షన్ నుంచి బతుకమ్మ తెప్ప, బ్రిడ్జి మీదుగా జగిత్యాల బస్ స్టాండ్ (సాయి రక్ష) వరకు మొత్తం 3. 6 కిలోమీటర్ల పరిధిలో 146 విద్యుత్ స్థంబాలతో సుందరీకరణ పనులకు సుమారు 2 కోట్ల 65 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు విడుదలవుతు న్నాయన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. వేములవాడలో దసరా పండుగ సందర్భంగా మహాలక్ష్మి వీధిలో జమ్మి చెట్టు వరకు నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు వివరించారు. కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం రూ. 1.30 కోట్లు, బీసీ భవన్ రూ. - 1.30 కోట్లు, ఎస్టీ భవన్ రూ.- 1.30 కోట్లు, క్రిస్టియన్ భవన్ రూ. - 1.30 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలో ముస్లింలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీ ఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని వెల్లడించారు. మురుగు నీరు గుడి చెరువులో, మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నా యన్నారు. గంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. వేములవాడ పరిధిలోని నాంపల్లి గుట్ట నుండి సంకేపల్లి వరకు పాత రోడ్డు ఉందని దానిని అభివృద్ధి చేయాలని, కోనాయపల్లి కాషాయపల్లి మధ్యలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బాలానగర్ షత్రాజ్ పల్లి మధ్యలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, రుద్రంగి భీమారం మండలాల్లో ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం చేపట్టాలని మంత్రిని ప్రభుత్వ విప్ కోరారు.

## -ఆలయ విస్తరణ పనుల్లో పాలుపంచుకోవడం అదృష్టం

వీటీఏడీఏ వైస్ చైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గా శ్రీ రాజ రాజేశ్వర ఆలయ అభివృద్ధి పనుల్లో బాగస్వామి కావడం అదృష్టమని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తిప్పాపూర్ జంక్షన్ వద్ద శివుడి థీమ్ తో అభివృద్ధి చేస్తామని వివరించారు. వీటీఏడీఏ ఆద్వర్యంలో రాజరాజేశ్వరస్వామి ఆలయంతో పాటుగా బద్ది పోచమ్మ ఆలయం, గుడి చెరువు సుందరికరణ, వేములవాడ మున్సిపల్ రోడ్ల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి పనులు చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

# అభిజ్ఞాన్ కుందు రికార్డు

జింబాబ్వే వేదికగా జరుగుతున్న అండర్-19 వరల్డ్ కప్ 2026లో భారత కుర్రాళ్లు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. తొలి మ్యాచ్‌లోనే అమెరికాపై 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి టోర్నీలో తమ సత్తా చాటారు. ముఖ్యంగా జూనియర్ క్రికెట్‌లో 125 సెంచరీలు బాదిన రికార్డు ఉన్న అభిజ్ఞాన్ కుందు, బౌలింగ్‌లో నిప్పులు చెరిగిన హెనిల్ పటేల్ భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు. బులవాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ అన్ని రంగాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శించింది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ ఆయుష్ మాత్రే మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. భారత పేసర్ హెనిల్ పటేల్ తన స్పెల్‌తో అమెరికా బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 16 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టి అమెరికా వెన్ను విరిచాడు. దీంతో అమెరికా జట్టు 35.2 ఓవర్లలో కేవలం 107 పరుగులకే



కుప్పకూలింది. భారత్ ఛేజింగ్ మొదలుపెట్టిన కొద్దిసేపటికే వర్షం రావడంతో ఆట నిలిచిపోయింది. దీంతో డక్ వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం భారత్ లక్ష్యాన్ని 37 ఓవర్లలో 96 పరుగులుగా నిర్దేశించారు. లక్ష్యం చిన్నదే అయినా భారత టాపార్డర్ తడబడటం అభిమానులను కాస్త ఆందోళనకు గురిచేసింది. 14 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీ (2), కెప్టెన్ ఆయుష్ మాత్రే (19), వేదాంత్ త్రివేది (2) తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరారు. భారత్ 25 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన వికెట్ కీపర్ బ్యాటర్ అభిజ్ఞాన్ కుందు తన అనుభవాన్నంతా ఉపయోగించాడు. జూనియర్ క్రికెట్‌లో ఇప్పటికే 125 సెంచరీలు బాదిన రికార్డు ఉన్న కుందు.. ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. విహాన్ మల్హోత్రా (18)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. చివరికి 41 బంతుల్లో 42 పరుగులు చేసిన కుందు.. ఒక అద్భుతమైన సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించి భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609